అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
ఆదివారం 09 జులై 2023

పోడు భూముల పట్టాల పంపిణీ

నవతెలంగాణ-వేమనపల్లి

మండలంలోని వేమనపల్లి రైతు వేదికలో శనివారం పోడు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ముఖ్యఅతిథిగా హాజరై పోడు భూమి పట్టాలను పంపిణీ చేశారు. 325 మంది రైతులకు 733.04 ఏకరాల పోడు భూమి పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజన ఆదివాసీ ప్రజలు ఎన్నో ఏండ్లుగా ఎదుర్కొంటున్న సమస్య పోడు భూముల సమస్యఅని అన్నారు. సీఎం కేసీఆర్ పెద్ద మనసుతో ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంగా పోడుభూమి పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేవారు. పోడు పట్టాల పంపిణీ కార్యక్రమం గిరిజన ప్రాంతాల్లో పండుగ వాతావరణంలో నెలకొందని తెలిపారు.. పట్టాలు అందుకున్న పోడు రైతులకు రైతుబంధు, రైతుబీమా, త్రిఫేజ్ కరెంట్ ఇస్తామని అన్నారు. ఇంకా అటవీ అధికారుల వేధింపులు ఉండవని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మయ్య, తహసీల్దార్ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

శాశ్వత లైబ్రరీని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియాలో నిరుద్యోగుల కోసం శాశ్వత లైబ్రరీని ఏర్పాటు చేయాలని ఏరియా నిరుద్యోగులు శనివారం మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సన్నద్ధం కావడానికి శ్రీరాంపూర్ ఏరియాలో లైబ్రరీ లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, కొంత మంది సుదూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సి వస్తుందని, అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని వాపోయారు. మేజర్ గ్రామపంచాయతీలైన సింగపూర్, తాళ్లపెల్లి నిరుద్యోగులకు, చదువుతున్న విద్యార్థులకు సింగరేణి ఆధ్వర్యంలో ప్రగతి మైదానంలోని సీఈఆర్ క్లబ్‌లో చదువుకోడానికి వీలు ఉండేదని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, సింగరేణి అధికారులు శాశ్వత లైబ్రరీని ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగులు శ్రీపల్లి రాజు. కట్ల శ్రీను, దుర్గం రఘుకుమార్. విజయరాజు, మోనిక, వంశీకృష్ణ, బొబ్బల శ్రీకాంత్ పాల్గొన్నారు.

కౌలురైతుకు భరోసా ఏదీ..?

- రైతుబంధు రాదు..రైతుబీమా లేదు
- పంట నష్టపోయినా పరిహారం దూరమే
- అర్హత కార్డులు లేక పంట రుణాలకు అవరోధం
- కష్టాల కడలిలో సాగు చేస్తున్న కౌలు రైతులు

భూమి పట్టాదారులదైనా..దున్నేది మాత్రం కౌలు రైతులే.. కష్టించి పసిడి పంటలు పండిస్తున్న కౌలు రైతులకు భరోసా లేకుండా పోయింది. ప్రభుత్వాల చిన్నచూపు కారణంగా వీరికి ఎలాంటి ప్రయోజనాలు దక్కడం లేదు. వ్యవసాయం తప్పా మరే ఇతర పనులు చేయలేని కౌలు రైతులు దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న రైతుబంధు.. మరణిస్తే ఆర్థిక సాయం కింద అందించే రైతుబీమా వంటి సౌకర్యాలకు నోచుకోవడం లేదు. ప్రభుత్వం నుంచి వీరికి ఎలాంటి గుర్తింపు కార్డులు లేకపోవడంతో ప్రకృతి విపత్తులతో పంట నష్టపోయినా కనీసం పరిహారానికి కూడా నోచుకోవడం లేదు. ప్రభుత్వం రుణ అర్హత కార్డులు జారీ చేయకపోవడంతో పంట రుణాలు కూడా అందడం లేదు. గతంలో కౌలు రైతులను ఆదుకుంటామని ప్రభుత్వం హామీనిచ్చినా కార్యరూపం దాల్చడం లేదు. ఫలితంగా కష్టాల కడలిలో వ్యవసాయం సాగించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



నవతెలంగాణ-ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

భూయజమానుల్లో పట్టాదారుల లాగానే కౌలుదారులు కూడా వ్యవసాయం చేస్తుంటారు. పంట పండించడంలో వారు పడినంత కష్టమే వీరికి ఉంటుంది. కానీ ప్రయోజనాల విషయంలో మాత్రం తేడాలు ఉన్నాయి. పట్టాలు కలిగిన భూ యజమానులకు ప్రభుత్వం నుంచి అన్ని సౌకర్యాలు లభిస్తుండగా.. భూములను కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్న రైతులకు మాత్రం ఎలాంటి ప్రయోజనం దక్కడం లేదు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 1.17లక్షల మంది కౌలు రైతులు ఉండగా ఆదిలాబాద్ జిల్లాలో 28,763మంది కౌలు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. 2011లో అప్పటి ప్రభుత్వం వాస్తవ సాగుదారుల చట్టం తీసుకొచ్చింది. ఆ సమయంలో రైతులకు రుణ అర్హత కార్డులు అందించి బ్యాంకు రుణాలతో పాటు వివిధ ప్రయోజనాలు కల్పించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత కూడా 2015లో రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులు సుమారు 40వేల మందికి రుణ అర్హత కార్డులు అందించింది. మళ్లీ వీటిని రెనివల్ చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. రైతుసంఘాల కోరిక మేరకు రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 2018లో అప్పటి జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరువతో జాయింట్ లెబినిటి గ్రూపు(జేఎల్‌బీ)లు నలుగురు రైతుల చొప్పున ఏర్పాటుచేసి బ్యాంకు రుణాలు అందించారు. ప్రతి ఏటా రెనివల్ చేయాల్సి ఉండగా ప్రభుత్వం దృష్టిసారించకపోవడంతో కౌలు రైతులకు ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది.

ఎలాంటి ప్రయోజనం దక్కడం లేదు

చాలా మంది రైతులు వ్యాపారం, ఉద్యోగం తదితర కారణాలతో వ్యవసాయం చేయకుండా కౌలుకు ఇచ్చేస్తుంటారు. వీటిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న కౌలు రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. ప్రభుత్వం ప్రస్తుతం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న ఏ పథకాలు కూడా కౌలు రైతులకు దక్కడం లేదు. పెట్టుబడి సాయం కింద ఎకరానికి రూ.5వేలచొప్పున రైతుబంధుతో పాటు రైతుబీమా వంటి పథకాలు భూ యజమానులకే చెందుతున్నాయి. ప్రకృతి విపత్తుల కారణంగా పంట నష్టపోయినా కౌలు రైతులకు నయా పైసా పరిహారం రావడం లేదు. ఒకవేళ పంట నష్టపోతే ప్రభుత్వం అందించే పరిహారం కూడా భూ యజమానులకే అందుతుంది. మరోపక్క పండించిన పంటను మార్కెట్‌లో అమ్మేందుకు కూడా అవరోధాలు ఏర్పడుతున్నాయి. వ్యవసాయశాఖ ప్రతి ఏటా చేపడుతున్న పంటల నమోదు సమయంలో భూ యజమానుల పేర్లనే పరిగణనలోకి తీసుకుంటుంది.

దీంతో పరిహారం వచ్చినా..ప్రభుత్వం నుంచి ఏ ప్రయోజనం వచ్చినా భూయజమానులకే చెందుతుంది. దీంతో కౌలు రైతులు పండించిన పంటలు నష్టపోతే దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. అప్పులు తీసుకొచ్చి వ్యవసాయం సాగిస్తున్న కౌలు రైతులు సక్రమంగా పండకపోతే వాటిని చెల్లించలేక ఆత్మహత్యలకు ఒడిగడుతున్న సందర్భాలుంటున్నాయి. ప్రభుత్వం గతంలో మాదిరిగా రుణ అర్హత కార్డులు అందించి ఆదుకోవాలని రైతులు, రైతు సంఘాల నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

రుణ అర్హత కార్డులు అందించాలి

సంగెపు బొర్రన్న, రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు



ప్రభుత్వం గతంలో మాదిరిగానే కౌలు రైతులకు రుణ అర్హత కార్డులు అందించి బ్యాంకు రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలి. రుణ అర్హత కార్డులు ఉండటం ద్వారా ప్రకృతి విపత్తులతో పంట నష్టపోయినా పరిహారం వచ్చేందుకు అవకాశం ఉంటుంది. గ్రామీణ ప్రాంతంలో కౌలు రేట్లు పెరగడం, పంట సాగు కోసం పెట్టుబడులు భారంగా మారడంతో కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా కౌలు రైతులను ఆదుకోవాలి.

రాజకీయం..ఆసక్తికరం..!

- ఎన్నికలకు సమాయత్తమవుతున్న పార్టీలు

నవతెలంగాణ-ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

వీక్లీ రౌండప్

ప్రస్తుత రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ఈ ఏడాది డిసెంబర్‌లో ఎన్నికలు జరగనుండటంతో రాజకీయ పార్టీలు దూకుడు పెంచాయి. ప్రధాన పార్టీలతో పాటు వివిధ రాజకీయ పార్టీలు, స్వతంత్రంగా బరిలో దిగాలనే ఆశావహులు ఎన్నికల బరిలో నిలిచేందుకు సమాయత్తమవుతున్నారు. ఎన్నికల సంగ్రామంలో నిలిచే అభ్యర్థులు ఇప్పటికే ప్రజల్లోకి వెళ్లి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. టికెట్లు తమకే వస్తాయని ఎవరికి వారు చెప్పుకుంటూ ఆ పార్టీల కార్యకర్తలు, ప్రజల మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, ప్రధాన ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్‌తో పాటు ఎన్నికల్లో గణనీయమైన ఓట్ల ద్వారా ప్రభావం చూపనున్న సీపీఐ(ఎం), సీపీఐ, బీఎస్పీ వంటి పార్టీలు ఎన్నికల బరిలో నిలిచేందుకు సంసిద్ధమవుతున్నాయి. ఎవరివారు ప్రత్యర్థులను మట్టికరిపించేందుకు రాజకీయ ఎత్తుగడలతో పాటు అస్త్రశస్త్రాలు సిద్ధం చేసుకుంటున్నాయి. ఆయా పార్టీల తరపున బరిలో నిలవాలని భావిస్తున్న నాయకులు అప్పుడే హామీల వర్షం గుప్పిస్తున్నారు. గెలిపిస్తే సమస్యలు తీరుస్తామని భరోసా ఇస్తున్నారు.

అగ్రనాయకుల సభలతో ఉత్తేజం

ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్దీ రాష్ట్రంలో ప్రధాన పార్టీల అగ్రనాయకులు సభలు నిర్వహించడం ఆయా పార్టీల్లో ఉత్తేజం నింపింది. ప్రగతి నివేదిక పేరిట ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు ఉమ్మడి జిల్లాలోని నిర్మల్, మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో భారీ సభలు నిర్వహించడం ద్వారా ఆ పార్టీల శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్నిచ్చింది. రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు వివరిస్తూనే ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించడం ద్వారా జనాన్ని తమవైపు తిప్పుకునే ప్రయత్నం చేశారు. మరోసారి అధికారం తమదేనని ధీమా వ్యక్తం చేశారు. మరోపక్క కర్ణాటక విజయంతో జోష్‌మీదున్న కాంగ్రెస్‌కు ఈ నెల 2వ తేదీన ఖమ్మంలో నిర్వహించిన రాహుల్‌గాంధీ సభ సక్సెస్ కావడంతో ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపింది. ఈ సారి అధికారంలోకి వస్తామని ఆ పార్టీ నాయకులు ఆశాభావంతో ఉన్నారు. సీఎల్పీ నాయకుడు భట్టి విక్రమార్క రాష్ట్రంలో చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఆదిలాబాద్ జిల్లా పిప్రి నుంచి మొదలు పెట్టడంతో జిల్లాలో పార్టీ బలపడేందుకు దోహదం చేసిందని ఆ పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. ఇక కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీలో రాష్ట్రంలోనూ పాగా వేసేందుకు ప్రయత్నాలు చేస్తోంది. కానీ ఇటీవల పార్టీలో జరిగిన పరిణామాలు ఆ పార్టీ శ్రేణులను కలవరపాటుకు గురిచేస్తున్నాయి. తాజాగా వరంగల్‌లో ప్రధాని మోదీ సభ నిర్వహించడంతో రానున్న ఎన్నికల్లో ప్రయోజనం చేకూరుస్తుందని ఆ పార్టీ శ్రేణులు ఆశతో ఉన్నాయి. ఇక ప్రజాచైతన్యయాత్ర, జీపుజాతలతో సీపీఐ(ఎం) ఇప్పటికే ప్రజాక్షేత్రంలోకి వెళ్లి వారి మద్దను కూడగట్టుకుంది. పరిష్కారం కోసం పోరాడుతూ అండగా ఉంటామని భరోసా ఇచ్చింది. గడపగడపకు సీపీఐ పేరుతో ఆ పార్టీ సైతం ప్రజల్లోకి వెళ్లి క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకొని ప్రజలకు మద్దతుగా ఉంటామని భరోసా ఇచ్చింది.బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ ఇప్పటికే జిల్లాలో పలుమార్లు పర్యటించి ప్రజా మద్దతును కూడగట్టే ప్రయత్నం చేశారు. ఆయా పార్టీలతో పాటు స్వతంత్రంగా బరిలో నిలవాలని భావిస్తున్న అనేక మంది అభ్యర్థులు గ్రామీణ ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజల్లోకి వెళ్లి మద్దతును కూడగట్టుకునే ప్రయత్నం చేయడం ఆసక్తికరంగా మారింది.

నా రక్షణ నా కుటుంబ బాధ్యత

నవతెలంగాణ-కాసిపేట



నా రక్షణ నాదే బాధ్యత నుండి నా రక్షణ నా కుటుంబ బాధ్యతగా మనకు మనమే సతహగా రక్షణ పొందాలని మందమర్రి ఏరియా ఇంజినీర్ నాగరాజు పేర్కొన్నారు. శనివారం కాసిపేట గనిపై రక్షణ అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ యజమాని ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా, ఆర్థికంగా ఉంటుందని, అప్పుడే సంస్థ బాగుంటుందని అలాగే సమావేశాలు జులై మాసం మొత్తం ఉంటాయని అన్నారు. రక్షణ ప్రతి క్షణం, ప్రతి నిమిషం ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్క వ్యక్తి ఆరోగ్యముగా ఉంటే సమస్త బాగుంటుందని, అవగాహనతో ప్రమాదాలను నివారించవచ్చునని, పని పైన దాసతో చేయాలని, అప్రమత్తతో ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి రక్షణ అధికారి రవీందర్, గని మేనేజర్ అల్లావుద్దీన్, రక్షణ అధికారి సునీల్ కుమార్, టీబీజీకేఎస్, ఏఐటీయూసీ పిట్ సెక్రెటరీ బైరి శంకర్, మీనుగు లక్ష్మీనారాయణ, ఇంజనీర్లు బాబు, మధుకర్, డిప్యూటీ మేనేజర్లు నిఖిల్, వెంకటేష్, వంశీకృష్ణ, దిలీప్, సర్వేయర్ వేకటేశ్వర్లు, రక్షణ కమిటీ సభ్యులు బండారు రమేష్, రవి, తోకల రమేష్ పాల్గొన్నారు.

నస్పూర్ : శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-న్యూటెక్ గనిలో శనివారం 'నా భద్రత-నా బాధ్యత' అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గని ఇన్‌ఛార్జి మేనేజర్ కొట్టె రమేష్ అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి శ్రీరాంపూర్ ఏరియా రక్షణాధికారి శ్రీధర్ రావు పాల్గొని 'భద్రత'పై ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమాధికారి పాల్ సృజన్, పిట్ ఇంజినీర్ రాజగోపాలచారి, ఇంజినీర్ కృష్ణ, వెంటిలేషన్ అధికారి శంకర్, సర్వే అధికారి పిచ్చేశ్వరావు, ఎంజీటీ చంద్రమౌళి, వర్కుమెన్ ఇన్స్‌పెక్టర్‌లు కరుణాకర్‌రాజు, వెంకటేశం, రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.

సమ్మె చేస్తున్న కార్మికులపై వేధింపులు ఆపాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్

నవతెలంగాణ-దండేపల్లి

సమస్యల పరిష్కారానికి సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులపై వేధింపులు ఆపాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజీత్ కుమార్ డిమాండ్ చేశారు. గత మూడు రోజులుగా సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులకు వారు సంఘీభావం తెలిపి మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని నాటి నుండి గ్రామపంచాయతీ కార్మికులు 11వ పీఆర్సీని వర్తింపజేయాలని పోరాటాలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నిరత్తినట్లు వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెంబర్ 48 తీసుకువచ్చి పాఠశాలలను ప్రభుత్వ కార్యాలయం పరిశుభ్రంగా ఉంచాలని అదనపు పని భారాన్ని మోపింది తప్ప వేతనాలు చెల్లించడంలో సమస్యల పరిష్కరించడం లేదని మండిపడ్డారు. జీఓ నెంబర్ 51 ద్వారా కార్మికుల పని భద్రత దూరం చేసి మల్టీపర్పస్ వర్కర్స్‌గా పనిచేసే భారాన్ని మోపిందని అన్నారు. కార్మికులకు రూ.రెండు లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చి నాలుగు సంవత్సరాలు గడుస్తున్న అమలుకు నోచుకోలేదని ఆగ్రాహం వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో చర్యలు తీసుకోకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి సురేష్, మండల అధ్యక్ష, కార్యదర్శులు రాజలింగు, బానేష్ నాయకులు సాయి కృష్ణ, శంకర్, సాగర్, లక్ష్మీ పాల్గొన్నారు.



దండేపల్లిలో..



హాజీపూర్

హాజీపూర్ : తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జెఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా హజీపూర్ ఎంపీడీఓ కార్యాలయం ముందు సమ్మె 3వ రోజు జరిగింది. ఈ సమ్మె శిబిరాన్ని శనివారం రాష్ట్ర జేఏసీ కో-కన్వినర్ (సీఐటీయూ) పాలడుగు సుధాకర్ సందర్శించి అనంతరం మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందాన్నారు. నాటి నుండి గ్రామపంచాయతీ కార్మికులు 11వ పీఆర్సీని వర్తింపజేయాలని పోరాటాలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మురళి, ప్రశాంత్, చారి, రాజేష్, సత్యనారాయణ, ప్రభాకర్, తిరుపతి పాల్గొన్నారు.

కెరమెరి : ప్రభుత్వం స్పందించే వరకు జీపీ కార్మికుల సమ్మె విరమించేది లేదని సీఐటీయూ మండల కన్వీనర్ కూటికల ఆనంద్ రావు అన్నారు. జీపీ కార్మికుల సమ్మె 3వరోజుకు చేరుకున్న సందర్భంగా మద్దతు తెలిపి ఆయన మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామపంచాయతీలలో 50వేల మంది గ్రామపంచాయతీ సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. కార్మికులందరిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ మండల అధ్యక్షుడు రాథోడ్ రాందాస్, రాంమిల్ల నరేష్, తిరసుల్ల సంతోష్, పార్ల స్వామి, పుల్లయ్య బుజంగ్ రావు, అదే వినేశ్, కుటికెల నగేష్, దత్తు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ రూరల్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పలు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కాగజ్‌నగర్ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు చేపడుతున్న సమ్మె శిబిరాన్ని శనివారం టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వైద్య శాంతి కుమారి, జిల్లా కార్యదర్శి మహిపాల్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ముంజం ఆనంద్ కుమార్ మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు బి. రమేష్, చైన్ రావు, మండల కమిటీ సభ్యులు మల్లేష్, విజయ్, కుమార్, భీంరావు, గౌరయ్య, ధర్మయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కౌటాల : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని సీఐటీయూ జిల్లా నాయకులు వెలిశాల కృష్ణమాచారి అన్నారు. మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు పంచాయతీ కార్మికులు తలపెట్టిన సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించిన వేతనాలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు జాడి మొరేశ్వర్, మండల ప్రధాన కార్యదర్శి మోర్లె నాగేష్, వీరితో పాటు కార్మికులు శంకర్, దేవాజీ, బ్రహ్మయ్య, కులాబ్‌రావు, మల్లయ్య పాల్గొన్నారు.

సిర్పూర్(టి) : ఎంపీడీఓ కార్యాలయం ముందు గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె నిర్వహిస్తున్నారు. శిబిరాన్ని సీఐటీయూ జిల్లా నాయకులు వెలిశాల కృష్ణమాచారి పాల్గొని మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు, వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, జీఓ నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచి ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి గణేష్, భార్గవ్, మారుతి, రాజమల్లు, మాజిత్ అలీ, ప్రమోద్‌కుమార్, భీమయ్య పాల్గొన్నారు.

ఆంధ్రా పాలన నుండి విముక్తి కోసమే సిర్పూరు నుండి పోటీ

- ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ వెల్లడి



నవతెలంగాణ-కాగజ్‌నగర్

సిర్పూరు నియోజకవర్గాన్ని ఆంధ్రా పాలన నుండి విముక్తి చేసేందుకే తాను ఈ ప్రాంతం నుండి పోటీ చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్ వెల్లడించారు. నాలుగో విడత బహుజన రాజ్యాధికార పాదయాత్రలో పాల్గొనేందుకు శుక్రవారం ఆయన కాగజ్‌నగర్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే, అతని కుటుంబసభ్యులు కేసీఆర్ అండతో అధికారులను గుప్పెట్లో ఉంచుకొని ఈ నియోజకవర్గాన్ని దోచుకుంటున్నాడని ఆరోపించారు. అందవెల్లి వద్ద వంతెన కూలితే మట్టి రోడ్డు నిర్మాణం పేరిట కోటి రూపాయలను దండుకున్నాడని అన్నారు. 13 రకాల రాయితీలతో సిర్పూరు పేపర్ మిల్లును ప్రారంభిస్తే అందులో స్థానికేతరులను తీసుకొని, స్థానికులకు తీవ్ర అన్యాయం జరుగుతున్నా ఎమ్మెల్యే ఏనాడూ నోరు మెదపలేదని అన్నారు. తన పార్టీ కార్యకర్తలకు దళితబంధు ఇవ్వడం, నోటిఫైడ్ భూములను ఆక్రమించడంలాంటి దో నెంబర్ దందాలకు స్థానిక ఎమ్మెల్యేనే కేరాఫ్‌గా మారాడని విమర్శించారు. యునిఫాం సివిల్ కోడ్ పేరుతో బీజేపీ మత రాజకీయాలతో ఎన్నికలలో లబ్ధి కోసం ప్రయత్నిస్తోందని, దీనిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. మాలి కులస్థులను ఎస్టీ జాబితాలో చేర్చుతామని గత రెండు ఎన్నికలలో కేసీఆర్ హామీ ఇచ్చి మోసం చేశాడని, తాము అధికారంలోకి వస్తే ఈ హామీ నెరవేర్చుతామని స్పష్టం చేశారు. తమ ఆదివాసీ నాయకుడు సోయం చిన్నయ్యపై ఉపా చట్టం కింద కేసు నమోదు చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. దీని వెనుక స్థానిక ఎమ్మెల్యే కోనేరు కోనప్ప హస్తం ఉందని ఆరోపించారు. సిర్పూరు ప్రాంత ప్రజల కోరిక మేరకు తాను ఈ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌక్‌లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సమావేశంలో బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వం విభజన హామీలు నెరవేర్చాలి

- మోడీగో బ్యాక్ అంటూ డీవైఎఫ్ఐ నిరసన



నస్పూర్‌లో..

నవతెలంగాణ-ఆసిఫాబాద్

రాష్ట్ర విభజన సమయంలో బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అప్పటివరకు తెలంగాణలో పర్యటించిన నైతిక హక్కు మోడీకి లేదని మోడీ గో బ్యాక్ అంటూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలో డీవైఎఫ్ఐ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ నీటి మూట అయిందన్నారు. విభజన చట్టంలో ఉన్న అనేక హామీలు తుంగలో తొక్కిందని తెలిపారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా తెలంగాణలో తిరిగే నైతిక హక్కు మోడీకి లేదని అన్నారు. మోడీ గో బ్యాక్ అంటూ అంతర్రాష్ట్ర రహదారిపై నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తిక్, జిల్లా సహాయ కార్యదర్శులు దుర్గం రాజ్ కుమార్, గెడం టికానంద్, జిల్లా ఉపాధ్యక్షుడు ఆత్మకూరి సతీష్, దుర్గం నిఖిల్, జిల్లా కమిటీ సభ్యులు శ్రావణి, రాజేశ్వర్, మాలశ్రీ పాల్గొన్నారు.

నస్పూర్ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వరంగల్ పర్యటనకు నిరసనగా సింగరేణి ఏరియాలలోని అన్ని గనులు, డిపార్ట్‌మెంట్లపై శనివారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి కార్మికులు నిరసన తెలిపారు. బొగ్గు బావులు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చినందుకు వ్యతిరేకంగా నిరసన తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా సింగరేణి ప్రాంతంలోని బొగ్గు గనులు సింగరేణికే కేటాయించాలని ఏఐటీయూసీ డిమాండ్ చేశారు. శ్రీరాంపూర్ ఉపరితలకనిలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్కే బాజీ సైదా మాట్లాడుతూ ప్రైవేటీకరణకు, కాంట్రాక్టీకరణ వ్యతిరేకంగా కార్మికులందరూ ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపరితల గనిలో చంద్రమోహన్, సత్తయ్య, ఆర్కే-7 గనిలో వీరభద్రయ్య, కొట్టే కిషన్ రావు, సారయ్య, ఎస్ఆర్‌పీ-1గనిలో మోత్కూరి కొమురయ్య, దాడి రాజయ్య, ఆర్కే-5గనిలో నర్సింగరావు, శ్రీనివాస్, 5బిలో విజయ్, రాజయ్య, సీహెచ్‌సీలో రాజేంద్రప్రసాద్, తిరుపతి, ఎస్ఆర్పి త్రీలో మల్లేష్, లక్ష్మీనారాయణ, ఆర్కే న్యూటెక్‌లో లక్ష్మణ్, సందీప్, గజ్జి రమేష్ పాల్గొన్నారు.

రాజ్యాధికారానికి బీసీలు ముందకు సాగాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జనాభాలో మెజారిటీ బీసీలు ఉన్నప్పటికీ రాజకీయాల్లో సరైన ప్రాధాన్యత ఏ పార్టీ ఇవ్వడం లేదని రాజ్యాధికారం కోసం బీసీలు ముందడుగు వేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్ అన్నారు. ఈ నెల 15న హైదరాబాద్ లోని ఎల్బీనగర్‌లో నిర్వహించే బీసీ రాజకీయ ప్లీనరీ వాల్ పోస్టర్‌ను శనివారం సంఘం నాయకులతో కలిసి జిల్లా కేంద్రంలోని సంఘ భవనంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకొని రాజకీయ అధికారానికి దూరం చేస్తున్నారని అన్నారు. పార్టీలకు అతీతంగా బీసీ రాజ్యాధికారం దిశగా బీసీలు అందరు అడుగు వేయాలన్నారు. దీనికోసం ప్లీనరీని వేదికగా చేసుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ నెల 15న కేబీఆర్ కన్వెన్షన్ మన్సూరాబాద్, ఎల్బీనగర్‌లో నిర్వహించే బీసీ రాజకీయ ప్లీనరీకి జిల్లా నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి రాజ్యాధికార ఆంక్షలు పెద్ద ఎత్తున చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంఘం ఉపాధ్యక్షులు పురోషోత్తం, బాలేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల జక్కయ్య, జిల్లా యూత్ గౌరవ అధ్యక్షుడు గుర్నులే మారుతీ, జిల్లా యూత్ సంఘం అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి సైదాం నాగరాజు, రైతు జిల్లా అధ్యక్షుడు వైరగడే మారుతీ పటేల్ పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్
ఆదివారం 09 జులై 2023

ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ప్యూరిఫై అందజేత

నవతెలంగాణ-దిలావర్‌పూర్



నర్సాపూర్(జి) మండలంలోని కుస్లి గ్రామానికి చెందిన నార్వాడి వెంకట్ రావ్ కుమారుడు నార్వాడి ప్రశాంత్ జన్మదినం సందర్భంగా శనివారం ప్రభుత్వ పాఠశాలలో యాభై వేలు విలువగల బ్లూషెల్ వాటర్ ప్యూరిఫైర్‌ను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బడ్గరి స్వరూప-భుమేష్, ఉపసర్పంచ్ సంతోష్, ఎస్ఎంసీ చైర్మెన్ రవి, బోజారాం పటేల్, అక్షయ్ పటేల్, ప్రధానోపాధ్యాయులు టి.రవి, ఉపాధ్యాయులు రాజేశ్వర్, భూమేష్, యువకుడు మల్కన్న పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-నిర్మల్



టీఎస్‌యూటీఎఫ్ నిర్మల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం మహాత్మ జ్యోతిబాపూలే, మైనారిటీ గురుకులాల్లో సభ్యత్వ నమోదు చేశారు. 23న జరిగే ఐక్య సదస్సు పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పెంట అశోక్, దాసరి శంకర్, జిల్లా కార్యదర్శి రాజేందర్‌లు ఈ సదస్సుకు హజరు కావాలని అన్నారు. కార్యక్రమంలో గురుకులాల ప్రిన్సిపల్, సిబ్బంది పాల్గొన్నారు.

కాలనీల్లోని సమస్యలను పరిష్కరిస్తా ..



నవతెలంగాణ-ఖానాపూర్

మున్సిపాలిటీ పరిధిలోని ఆయా కాలనీల్లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే రేఖా నాయక్ అన్నారు. శనివారం ఖానాపూర్ పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో ఆమె పర్యటించారు. కాలనీలోని ఆయా ప్రాంతాల్లో ఉన్న సమస్యలను ప్రత్యక్షంగా చూశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కాలనీవాసులు డ్రైనేజీతో పాటు పలు సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. దీనికి ఎమ్మెల్యే స్పందిస్తూ ఇటీవలే సీఎం కేసీఆర్ నిర్మల్ జిల్లా పర్యటనలో ఖానాపూర్ మున్సిపాలిటీకి రూ.25కోట్లను మంజూరు చేశారని అన్నారు. ఇప్పుడు వాటిని ఖానాపూర్ పట్టణంలోని అన్ని సీసీ రోడ్లు, డ్రైనేజ్‌ల నిర్మాణా పనులు చేపడతామని అన్నారు. అంతేకాకుండా శ్రీరామ్‌నగర్ గోదావరి వద్ద ఎల్లమ్మ ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం నూతన షెడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. అలాగే నూతన పుష్కర్‌ఘాట్ నుండి ముందుకు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఆమె వెంట కాలనీవాసులు, పట్టణ మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మురుగు నాలాలు సక్రమంగా ప్రవహించేలా చర్యలు



నవతెలంగాణ-నిర్మల్

వర్షాకాల నేపథ్యంలో మురుగునీటి నాలాలతో ప్రజానికానికి ఇబ్బందులు తలెత్తకుండా, మురుగునీరు నాలాలు ద్వారా సక్రమంగా ప్రవహించేలా తగు చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. శనివారం పట్టణంలోని గాంధీచౌక్ ప్రాంతంలో పర్యటించి, మురుగు నీటి నాలాలను పరిశీలించారు. తక్షణమే మున్సిపల్ సిబ్బందితో గాంధీచౌక్ చౌరస్తా ప్రాంతంలో మురుగునీటి నాలాలను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. వర్షాకాలం కావటంతో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, తగు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. మున్సిపాలిటీ పారిశుధ్య సిబ్బంది సానిటేషన్ పరంగా నిత్యం ప్రతీ వార్డుల్లో పర్యటించి, రోడ్లు, నాలాలు, పరిసరాలను శుభ్రం చేయటం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో పట్టణ 42 వార్డుల్లో మురుగునీటి నాలాలు, రోడ్లు, ఇతర అభివృద్ధి పనులు చేపట్టి శాశ్వత పరిష్కారం చేస్తామని అన్నారు. అనంతరం డాక్టర్ లెన్ ప్రాంతంలో జరుగుతున్న ఫుట్ పాత్ నిర్మాణ పనులను, ధర్మసాగర్ అంబేద్కర్ విగ్రహం నుండి బర్కత్‌పుర వరకు చేపట్టబోయే రోడ్డు పనులను పరిశీలించారు. చైర్మెన్ వెంట ఏఈ హరిభూవన్, కౌన్సిలర్స్ పూదరి రాజేశ్వర్, మేడారం అపర్ణ ప్రదీప్, ఎడిపెల్లి నరేందర్, ముజాయిద్ చౌస్, నాయకులు కొప్పుల శ్రీధర్, కాసిమ్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

ఐఐటీలో సీటు సాధించిన విద్యార్థికి ఘన సన్మానం



నవతెలంగాణ-లక్ష్మణచాంద

ఇటీవల ప్రకటించిన జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన మండల కేంద్రానికి చెందిన దూస చేతన్ ఐఐటీ కాన్పూర్‌లో సీటు పొందారు. దూస చేతన్‌ను సర్పంచ్ ముత్యంరెడ్డి ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. నేటి విద్యార్థులు అందరూ చేతన్‌ను ఆదర్శంగా తీసుకొని మండలానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చేతన్ తల్లితండ్రులు లక్ష్మి నారాయణ, రాజమణి, పీఏసీఎస్ డైరెక్టర్ రాజేశ్వర్, వార్డు సభ్యులు పోశెట్టి, గ్రామస్తులు పాల్గొన్నారు.

విజ్ఞాన్ రత్న లాంటి ఉన్నత అవార్డులు ఆహ్వానించదగినవి

నవతెలంగాణ-నిర్మల్



విజ్ఞాన్ రత్న లాంటి ఉన్నత అవార్డులు ఇవ్వటం ఆహ్వానించదగినవని జన విజ్ఞాన వేదిక సైన్స్ అండ్ టెక్నాలజీ కన్వీనర్ పోలకొండ నారాయణ వర్మ అన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎస్ఐటీయూ భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. విజ్ఞాన శాస్త్రం, మెడికల్ విభాగంలో జరిగే పరిశోధనలకు ఇచ్చే అవార్డులను తగ్గించటం, విజ్ఞాన ప్రసార్ సంస్థను నిర్వీర్యం చేయడం విరమించుకోవాలని అన్నారు. సైన్స్ పరిశోధకులకు 'విజ్ఞాన్ రత్న' లాంటి ఉన్నత అవార్డులు ఇవ్వాలని అన్నారు. అదే రీతిలో సైన్స్, మెడికల్, ఇతర విజ్ఞాన శాస్త్ర పరిశోధకులకు యధావిధిగా అవార్డులు ఇచ్చి ప్రోత్సహించడం వలన, ఎక్కువ శాస్త్రవేత్తల ఆవిష్కరణలను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గాజర్ల నారాయణ వర్మ, ప్రధాన కార్యదర్శి అంకం గంగాధర్, గౌరవ అధ్యక్షులు ఆకుల సుదర్శన్, రాష్ట్ర కార్యదర్శి గజపల్లి నర్సయ్య, చెకుముకి కన్వీనర్ అనంత విశ్వేశ్వర్, కార్యదర్శి రావుల గంగన్న, సభ్యులు పాల్గొన్నారు.

ఫ్యాక్టరీ పనులు

ఆపే దాకా అలుపెరుగని పోరాటం చేస్తాం

నవతెలంగాణ-దిలావర్‌పూర్



మండలంలోని దిలావర్‌పూర్, గుండంపల్లి గ్రామాల మధ్య పంట పొలాల్లో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ పనులను ఆపేదాక అలుపెరుగని పోరాటం చేస్తామని రైతులు పేర్కొన్నారు. గత కొన్ని రోజుల క్రితం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌కు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓకు ఇథనాల్ ఫ్యాక్టరీ పనులను నిలిపివేయాలని ఫిర్యాదు చేశారు. సమస్య పరిష్కారం కొరకు కృషి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. మళ్లీ వారం గడవక ముందే తిరిగి ఆ పనులను ఆపకుండా కొనసాగిస్తున్నారని గుండంపెల్లి గ్రామానికి చెందిన అన్ని పార్టీల నాయకులు, రైతులు శనివారం జాతీయ రహదారి 66 దిలావర్‌పూర్ బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, రైతులు మాట్లాడుతూ ఇథనాల్ ఫ్యాక్టరీని స్థాపించడంతో అనేక ఇబ్బందులకు గురవుతామని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీ నుండి వెలువడే పొగ నుండి వాయు కాలుష్యం ఏర్పడి గ్రామ ప్రజలు అనారోగ్యానికి పాలయ్యే అవకాశం ఉందని అన్నారు. ఫ్యాక్టరీ నుంచి వచ్చే వ్యర్థపు నీరు గోదావరి నదిలో కలవడంతో నదినీరు కలుషితమయమై జీవరాశి



మనుగడకు ముప్పు ఏర్పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై ఫ్యాక్టరీ పనులు ఆపేవరకు వివిధ కార్యాచరణలతో ధర్నా చేపడతామని తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ధర్నా స్థలానికి చేరుకుని ఆందోళన కారులను చెదరగొట్టే ప్రయత్నించగా ఆందోళనకారులు ప్రతిఘటించారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషిచేస్తామని ఎస్సై గంగాధర్ హామీ ఇవ్వడంతో రాస్తారోకోని నిలిపివేశారు. ధర్నా కార్యక్రమంలో జెడ్పీటీసీ తక్కుల రమణరెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ దేవేందర్‌రెడ్డి, ఎంపీటీసీ ఏలాల అమృత చిన్నారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే పల్లెల అభివృద్ధి



- ఎమ్మెల్యే అజ్మీరా రేఖ నాయక్

నవతెలంగాణ-కడెం

బీఆర్ఎస్‌తోనే పల్లెలు అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్యే రేఖా నాయక్ అన్నారు. శనివారం మండలంలోని పాండ్వాపూర్ గ్రామంలో పల్లెపల్లెకు రేఖక్క కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే అజ్మీరా రేఖ నాయక్ పర్యటించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు అమలవుతున్నాయని అన్నారు. చిన్న చిన్న సమస్యలు ఉండటం సహజమని వాటికి కూడా వెంటనే పరిష్కారం చేయడానికి పల్లెపల్లెకు రేఖక్క కార్యక్రమంలో ద్వారా అధికారులను వెంట పెట్టుకొని రావడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామ ప్రజలు విన్నవించిన సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు జొన్నల చంద్రశేఖర్ గుప్తా, రైతుబంధు సమన్వయ సమితి, మండల అధ్యక్షులు జీవన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కట్ట శ్యాంసుందర్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు గొల్ల వేణుగోపాల్, కడెం సర్పంచ్ కొండాపూరం అనూష లక్ష్మణ్, పాండ్వాపూర్ సర్పంచ్ పిన్నం మల్లవ్వ మల్లేష్, నచ్చన్‌ఎల్లాపూర్ సర్పంచ్ బొడ్డు గంగన్న, లింగాపూర్ సర్పంచ్ ఆకుల బాలవ్వ లచ్చన్న, అంబారిపేట్ ఎంపీటీసీ కట్ల సింధూజ సాగర్, పెద్ద బెల్లాల్ సర్పంచ్ రమాదేవి సురేందర్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కొత్త పీఆర్సీ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలి

- పాఠశాలలో పారిశుధ్య కార్మికులను నియమించాలి
- ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కొత్త పీఆర్సీ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు జాదవ్ అశోక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్టీయూ భవనంలో జిల్లా అత్యవసర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంటనే కొత్త పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేసి, తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాలలు ప్రారంభమైనప్పటికీ పారిశుధ్య కార్మికులను నియమించకపోవడంతో పాఠశాలలు చెత్తకుప్పలుగా మారుతున్నాయని విమర్శించారు. పాఠశాలలు ప్రారంభమై దాదాపు ఒక నెల గడుస్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు అందించలేకపోయారని అన్నారు. ఉచిత ఏకరూప దుస్తుల పంపిణీ జరగలేదని అన్నారు. ఉపాధ్యాయ నియామకాలు చేపట్టకుండా కనీసం విద్యా వాలంటీర్లను నియమించకుండా సర్దుబాటు పేరిట ఉపాధ్యాయులను వేధించడం సరికాదన్నారు. టీచర్ల బదిలీల నోటిఫికేషన్ గత విద్యా సంవత్సరంలో వెలువడిన నేటికీ కోర్టులో ప్రభుత్వం నాన్చుడు ధోరణిని అవలంబిస్తుందని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే చిత్తశుద్ధితో ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులను చేపట్టుటకు చొరవ చూపాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ, ఏరియర్స్, మెడికల్ బిల్లులు, సరెండర్ బిల్లులు, జీపీఎఫ్, పార్ట్ ఫైనల్ బిల్లులు, టిఎస్జిఎల్ఐ తదితర అన్ని రకాల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 317 జీఓ ద్వారా ఇతర జిల్లాలకు కేటాయించబడిన స్పౌజ్ ఉపాధ్యాయులను వారి సొంత



జిల్లా అయిన ఆదిలాబాద్‌కు కేటాయించాలని అన్నారు. ఈ మేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి మూగ శ్రీనివాస్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖలో అప్‌గ్రేడ్ అయిన ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ పోస్టులను మంజూరు చేయాలని, పెండింగ్‌లో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలల భోజన బిల్లులను వెంటనే మంజూరు చేయాలని అన్నారు. ఈ విద్యా సంవత్సరంలో కూడా ఇప్పటివరకు జీసీసీ ద్వారా ఆశ్రమ పాఠశాలలకు సరుకులు అందించకపోవడం శోచనీయమని అన్నారు. వెంటనే సంక్షేమ హాస్టళ్లకు ఆశ్రమ పాఠశాలలకు సరుకులు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బెజ్జంకి రవీంద్ర, జిల్లా సహాధ్యక్షులు జాదవ్ రవికుమార్, చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షురాలు శీతల్ చౌహాన్, జిల్లా నాయకులు పోచారెడ్డి, ప్రేమ్‌దాస్, సంజీవరెడ్డి, దినేష్, సంతోష్ వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



ఆదిలాబాద్‌లో ఎమ్మెల్యే జోగు రామన్న పాలన అంతమే కాంగ్రెస్ పంథా అని కాంగ్రెస్ నాయకులు కంది శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని సెంట్రల్ గార్డెన్‌లో ఖిజర్ పాషా, అబ్దుల్ రషీద్, షేక్ అయ్యూబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన చేరికల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పట్టణంలోని చిలుకూరి లక్ష్మీనగర్, సంజయ్‌నగర్, తాటిగూడ, రాంనగర్, భగత్ సింగ్‌నగర్, రిక్షాకాలనీ, సుందరయ్యనగర్, బొక్కలగూడ, కేఆర్కేకాలనీ, లీలానగర్, బంగారిగూడ, గాంధీనగర్, అంబేద్కర్‌నగర్ కాలనీలనుంచి పలువురు కాంగ్రెస్‌లో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకు ముందు మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పై నమ్మకంతో పలువురు చేరుతున్నారని అన్నారు. కార్యక్రమంలో గిమ్మ సంతోష్ రావు, జిల్లా మైనారిటి సెల్ చైర్మెన్ షకీల్, షేక్ నదీం రజా, నాగర్కర్ శంకర్, అల్లూరి అశోక్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, అయ్యూ, గోవింద్‌రావు, అఫ్సర్, రవి, షకీల్ అఫీజ్, అక్బర్ పాల్గొన్నారు.

ఆశ వర్కర్లపైన మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యలు ఖండిస్తున్నాం

- ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు సుజాత

నవతెలంగాణ-నిర్మల్

ఆశ వర్కర్లపైన మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యలు సమంజసం కాదని, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు సుజాత శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల హైదరాబాద్ శిల్పకళా వేదికలో జీహెచ్ఎంసీలో కొత్తగా ఆశ వర్కర్లకు నియామకపత్రాలను అందజేస్తూ, దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలోనే ఆశాలకు అత్యధిక పారితోషికాలను చెల్లిస్తున్నామని మంత్రి హరీశ్‌రావు అన్న వ్యాఖ్యలను ఖండిస్తున్నామని వెల్లడించారు. తెలంగాణ ఏర్పడి పది సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ తెలంగాణలోని ఆశ వర్కర్లకు నిర్ణిత వేతనం నిర్ణయం చేయకుండా అనేక రకాల ఇబ్బందులకు రాష్ట్ర ప్రభుత్వం గురి చేస్తున్నదని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్, హర్యానా, ఇతర రాష్ట్రలో మన తెలంగాణ కంటే ఎక్కువ పారితోషకాలు అక్కడ ప్రభుత్వం చెల్లిస్తున్నదని తెలిపారు. ఇంకా అనేక రాష్ట్రాలలో ఏఎన్ ఎం నియామకాల్లో ఆశాలకు అవకాశం కల్పిస్తున్నారని వెల్లడించారు. ఇంకా అనేక సౌకర్యాలు ఇతర రాష్ట్రాల్లో కల్పిస్తున్నారని పేర్కొన్నారు. కానీ తెలంగాణలో ఇన్ని సంవత్సరాలు గడిచినా ఆశ వర్కర్లు రాసే 32 రకాల రిజిస్టర్స్‌ను ఇప్పటివరకు ప్రభుత్వం అందించలేదని, పీఆర్సీ పెంచిన ఎరియర్స్ 7 నెలల అమౌంట్ ఇప్పటివరకు చెల్లించలేదని పేర్కొన్నారు. కరోనా రిస్క్ అలవెన్స్ కేంద్రం ఇచ్చిన వేతనాలు 16 నెలల బకాయిలు ఒక్కొక్క ఆశ వర్కర్‌కు రూ.10వేలు ఇప్పటివరకు ఆశాలకు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేస్తుందని విమర్శించారు. పని భారాన్ని విపరీతంగా పెంచుతున్నదని తెలిపారు. పనిచేయని సెల్ ఫోన్స్ ఇచ్చి నిరంతరం ఆన్‌లైన్‌లో పనిచేయాలని ఒత్తిడి చేస్తున్నట్టు తెలిపారు. ఈ మధ్య ప్రతినెల పారితోషికాలు కూడా ప్రభుత్వం చెల్లించడం లేదని తెలిపారు. మొబైల్ శిక్షణ కోసం ఒక్కొక్క ఆశావర్కర్‌కు రూ .50వేలు ఖర్చు పెడతామని చెప్తున్న ప్రభుత్వం, దీనికంటే ముందు ఆశా వర్కర్లకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రూ.18వేలు నిర్ణిత వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని, పని భారం తగ్గించాలని, 5జి టెక్నాలజీ మొబైల్‌ను అందించాలని కోరారు.

వృత్తి శిక్షణలతో జీవనోపాధి పొందవచ్చు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

వృత్తి శిక్షణ కార్యక్రమాలు నేర్చుకోవడం వలన ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చుని జిల్లా విద్యాశాఖాధికారి ప్రణీత తెలిపారు. శనివారం జన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో అందిస్తున్న బ్యూటిషన్ సెంటర్‌ను జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో ఆమె సందర్శించి మాట్లాడారు. మహిళలు వృత్తి నేర్చుకుని పనిలో నిమగ్నం అయితే ఒత్తిడి నుంచి విముక్తి చెందవచ్చుని ప్రతి ఒక్కరూ చదువుతో పాటు శిక్షణ కార్యక్రమాలు నేర్చుకోవాలని అన్నారు. వృత్తి నైపుణ్య మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జన శిక్షణ సంస్థ కార్యక్రమాలు జిల్లా అధికారుల సమక్షంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. యువతీ, యువకులు ఉచిత శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ వర్ని సంతోష్, ఫీల్డ్ ఆఫీసర్ చందు, టీచర్ సంగీత పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత



నవతెలంగాణ-కుభీర్

కుంటాల మండలంలోని అంబకంటి గ్రామానికి చెందిన జాదవ్ కైలాస్ మే నెల 5న కుభీర్ మండలంలోని సిరిపెల్లి గ్రామంలో తన సెల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. దీంతో అతను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా అప్లై చేసి, పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు చేసుకున్నాడు. దీంతో పోయిన సెల్‌ఫోన్ సీఈఐఆర్ ఫోన్ నెంబర్ ద్వారా మొబైల్‌ను కనుగొని శనివారం కుభీర్ పోలీస్ స్టేషన్‌లో బాధితునికి కుభీర్ ఎస్సై ఎండీ షరీఫ్ సెల్ ఫోన్‌ను అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ఎవరైనా సెల్ ఫోన్ పోగొట్టుకుంటే పోలీసులు సమాచారం అందించి, పోయిన సెల్ ఫోన్‌ను తిరిగి అప్పగించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అదే విధంగా దొరికిన సెల్‌ఫోన్ ఆ వ్యక్తికి ఇవ్వకుండా వారి వద్దనే ఉంచుకోవడం జరిగితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

టీ9 టికెట్ సమయాల్లో మార్పు

నవతెలంగాణ-లక్ష్మణచాంద

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రతిష్టత్మకంగా ప్రవేశపెట్టిన టీ9 టికెట్‌కు మంచి ఆదరణ లభిస్తుండటంతో, ప్రయాణికుల సౌకర్యం కోసం టీ9 టికెట్ ప్రయాణ సమయాల్లో మార్పు చేసినట్లు శనివారం సంస్థ మేనేజర్ సాయన్న తెలిపారు. ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు పల్లె వెలుగు బస్సులలో 60 కిలోమీటర్ల పరిధిలో ప్రయాణం చేయవచ్చని పేర్కొన్నారు. పల్లెవెలుగు బస్సు లేని సమయంలో రూ.20 చెల్లించి ఎక్స్‌ప్రెస్ బస్సులో కూడా ప్రయాణం చేసే సౌకర్యం కలిపిస్తున్నామని డిపో మేనేజర్ అన్నారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడం సంస్థ ఉద్యేశమని తెలిపారు. ప్రజలు ఆర్టీసీని ఆదరించాలని కోరారు.

ఈనెల15న ఆర్జేడీ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

యాపల్‌గూడ ప్రధానోపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవడంలో జాప్యాన్ని నిరసిస్తూ ఈనెల 15న వరంగల్ ఆర్జేడీ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని టీఎస్‌యూటీఎఫ్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.స్వామి, వి.అశోక్‌లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆర్జేడీ కార్యాలయానికి వారు ధర్నా నోటీసు పంపించారు. నిధుల దుర్వినియోగానికి పాల్పడి, నిబంధనలు ఉల్లంఘించిన యాపల్‌గూడ ప్రధానోపాధ్యాయుడిపై ఫిర్యాదు చేసి, ఏడాది గడిచినా, జిల్లా విద్యాధికారి విచారణ రిపోర్టు సమర్పించి 4 నెలలు గడిచినా, ఆయనపై చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. దీనివల్ల ఉపాధ్యాయుల్లో తప్పుడు సంకేతం వెళ్లే అవకాశం తెలిపారు. ఆర్జేడీ వెంటనే స్పందించి, సదరు ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని, లేనిచో ఈనెల 15న వరంగల్ ఆర్జేడీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని తెలిపారు.

బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఖానాపూర్

ఖానాపూర్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు రాకేష్ తండ్రి మాజీ ఆర్మీ ఉద్యోగి రాజన్న కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఇంటివద్ద విశ్రాంతిలో ఉండగా శనివారం ఎమ్మెల్యే అజ్మీరా రేఖ నాయక్ పరామర్శించారు. అనంతరం ఖానాపూర్ గౌడ సంఘం నాయకుడు నర్సగౌడ్ కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై ఇంటివద్ద విశ్రాంతిలో ఉండగా ఆయనను పరామర్శించారు. ఆమె వెంట నాయకులు, కార్యకర్తలు, ఉన్నారు.

మహా ధర్నాను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పెన్షనర్స్ సమస్యలు పరిష్కరించరించడంలో ప్రభుత్వం విఫలమైందని పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శశికాంత్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనికి నిరసనగా తెలంగాణ ప్రభుత్వ జాక్ ఆధ్వర్యంలో ఈ నెల 12 హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ధర్నాను ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ న్యూఢిల్లీ సెక్రటరీ జనరల్ సుధాకర్ ప్రారంభిస్తారని తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని పెన్షనర్స్ అందరూ పెద్ద ఎత్తున పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

ఈనెల 10నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఈనెల 10నుంచి 15వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించాలని ఆదిలాబాద్ డీఈఓ ప్రణీత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఐదు రోజుల పాటు వివిధ కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఈ గ్రంథాలయ వారోత్సవాల నిర్వహణ తీరును, తొలిమెట్టు మండల నోడల్ అధికారులు, ఎంఈఓలు పర్యవేక్షించాలని ఆదేశించారు. అన్ని కార్యక్రమాలపై ఒక నివేదిక రూపొందించి డీఈఓ కార్యాలయంలో అందించాలని కోరారు.

10 నుంచి ఎండీఎం కార్మికుల టోకెన్ సమ్మె

నవతెలంగాణ-కాగజ్‌నగర్

ఈ నెల 10 నుండి 12వ తేదీ వరకు మధ్యాహ్న భోజన కార్మికులు వంట బంద్ చేసి టోకెన్ సమ్మె చేపట్టనున్నట్లు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ముంజం ఆనంద్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఈ సమ్మె చేపట్టనున్నట్లు తెలిపారు. 2022, మార్చిలో బడ్జెట్ సమావేశాలలో వేతనాలు పెంచుతున్నట్లు సీఎం ప్రకటించారని, ఏరియర్స్‌తో సహా జీఓ నెంబర్ 8 ప్రకారం వేతనాలు చెల్లించాలని, కొత్త మెను సవరించాలని, పెండింగ్ బిల్లులు తక్షణం విడుదల చేయాలని, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ అక్షయపాత్రకు అప్పచెప్పే విధానాన్ని మానుకోవాలని డిమాండ్ చేస్తున్నామనే తదితర డిమాండ్లతో ఈ టోకెన్ సమ్మె చేపట్టనున్నట్లు తెలిపారు.

వాహనదారులు అన్ని రకాల ధ్రువపత్రాలు కలిగి ఉండాలి

నవతెలంగాణ-జన్నారం



వాహనదారులు అన్ని రకాల ధ్రువపత్రాలు కలిగి ఉండాలని లక్షెట్టిపేట సీఐ కృష్ణారెడ్డి జన్నారం ఎస్సై బి.సతీష్‌లు అన్నారు. శనివారం మండలంలోని తపాలాపూర్, ఇందన్‌పెల్లి, కలమడుగు చెక్‌పోస్టుల వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీటు బెల్టు ధరించాలన్నారు. పరిమితికి మించి వేగంగా వెళ్లకూడదన్నారు. రోడ్డు నియమ నిబంధనలు పాటించాలన్నారు. మంచిర్యాల నుంచి ఆదిలాబాద్, నిర్మల్ వెళ్లే, అటు నుంచి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 13న పాఠశాలలో బంద్

నవతెలంగాణ-నస్పూర్



కేజీ టు పీజీ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని జులై 13వ తేదీన స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అన్ని పాఠశాలలకు బంద్ పిలుపునివ్వడం జరుగుతుందని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాగం శ్రీకాంత్, మిట్టపల్లి తిరుపతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పెండింగ్ పాఠ్యపుస్తకాలు అందించి, ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫామ్స్ అందించాలని అన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని, మన ఊరు-మన బడి పథకాన్ని అన్ని పాఠశాలలకు వర్తింపజేయాలని పేర్కొన్నారు. నిధులు సక్రమంగా ఖర్చు చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్ పోస్టులు భర్తీ చేసి మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ నూతన మండల అధ్యక్షుడికి సన్మానం



నవతెలంగాణ-జన్నారం

మండలంలోని పైడిపల్లి గార్డెన్‌లో శనివారం నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముజఫర్ అలీ ఖాన్‌కు ఆ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీత ముజఫర్ అలీ ఖాన్ మాట్లాడుతూ ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్‌లో 25 సంవత్సరాల నుంచి పార్టీ కోసం పనిచేశానని తెలిపారు. తనపై నమ్మకంతో అధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్‌ను భారీ మెజార్టీతో గెలిపించే విధంగా కార్యకర్తలతో మమేకమై రాబోవు రోజుల్లో కాంగ్రెస్‌ను ఖానాపూర్ నియోజకవర్గంలో గెలుపు దిశగా పనిచేస్తానని తెలిపారు. అనంతరం పార్టీ ఆధ్వర్యంలో దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. అదేవిదంగా వైయస్సార్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో రాజశేఖర్ రెడ్డి జయంతిని ఆ పార్టీ రాష్ట్ర నాయకురాలు సిరికొండ లక్ష్మి, మండల అధ్యక్షుడు పురుషోత్తం ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళ్లు అర్పించి ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లను పంపిణీ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వంతోనే గ్రామాలాభివృద్ధి



నవతెలంగాణ-సిర్పూర్(టి)

రాష్ట్ర ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని తాండాల్లో పోడు భూముల పట్టాల పంపిణీతో గిరిజనుల్లో ఆనందంవ్యక్తం అవుతుందని జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. ఈ రోజు శనివారం సిర్పూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో పలు గ్రామాల లబ్దిదారులు 421 మందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందిస్తున్నారని పోడు భూముల పట్టాల పంపిణీతో గిరిజన ఆదివాసి గ్రామాల్లో సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రతి ఇంటికి కేసీఆర్ సంక్షేమ ఫలం అందుతుందని అన్నారు. గిరిజనులకు ఎన్నో ఏళ్ల కలను సీఎం కేసీఆర్ సహకారం చేశారన్నారు. తాండాలను పంచాయతీలుగా గుర్తించడంతో పాటు అభివృద్ధికి నిధులు కేటాయింపు గిరిజనులకు రిజర్వేషన్ల పెంపు వంటివి సీఎం కేసీఆర్ తోనే సాధ్యమయ్యాయని అన్నారు. పోడు పట్టాలు అందుకున్న రైతులు రైతుబంధు రైతు బీమా వర్తిస్తాయని తెలిపారు.

నేడు బోనాల జాతర ఉత్సవాలు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ పట్టణం సర్‌సిల్క్‌లోని మహంకాళి దేవాలయంలో ఆదివారం బోనాల జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు బోనాల కమిటీ అధ్యక్షులు తుమ్మ రమేష్ తెలిపారు. బోనాల జాతర సందర్భంగా మధ్యాహ్నం ఒంటి గంటకు స్థానిక లారీ చౌక్ నుండి మహంకాళి దేవాలయం వరకు శోభాయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. జాతర ఉత్సవాలను ప్రతీ ఒక్కరు విజయవంతం చేయాలని కోరారు.

మహాత్మ జ్యోతిబాపూలే గురుకులంలో ఖాళీల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలోని మహాత్మాజ్యోతిభాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో వివిధ సబ్జెక్టుల్లో విద్యా బోధనకు తాత్కాలిక పద్ధతిలో అతిధి ఆధ్యాపకులు, ఉపాధ్యాయుల(మహిళలకు మాత్రమే) నుంచి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కన్వీనర్ వెంకట ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అతిధి అధ్యాపకుల కోసం ఆంగ్లం భౌతిక శాస్త్రం సాంఘిక శాస్త్రం లలో ఖాళీలు ఉన్నాయని ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన చేయవలసి ఉంటుందని పేర్కొన్నారు. జూనియర్ కళాశాలలో తెలుగు, ఇంగ్లీష్, మాథ్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ, ఫిజిక్స్ అంశాలలో ఖాళీలు ఉన్నాయని తెలిపారు. ఆసక్తి గల మహిళ అభ్యర్థులు, సంబంధిత విద్యార్హతలు గల సర్టిఫికెట్లతో మహాత్మా జ్యోతిబాపూలే బాలుర కళాశాల, పాఠశాల ఆసిఫాబాద్‌లో దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తులకు ఈ నెల 15 చివరి తేదీన నిర్ణయించడం జరిగిందని, 18వ తేదీన జిల్లా కేంద్రంలోని బాలుర గురుకుల పాఠశాలలో ఇంటర్వ్యూలు, డెమో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9704711487 నెంబర్‌ను సంప్రదించాలని, అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులలో పీజీ, బీఈడీ తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు.

రెండేళ్లయినా వారధి జాడేదీ..?

నవతెలంగాణ-కాగజ్‌నగర్

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వస్తే మన రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకోవచ్చని పాలకులు ఊదరగొట్టారు. అమరవీరుల పుణ్యమా అని తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది. ఇటీవలనే తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను కూడా ఘనంగా జరిపారు. రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు సాగుతోందని ఈ ఉత్సవాలలో పాలకులు ఊదరగొట్టారు. కాని సిర్పూరు నియోజకవర్గం మాత్రం రోజు రోజుకు అభివృద్ధి పథంలో పయనిస్తోందా, లేక తిరోగమనం దిశలో పయనిస్తోందా అని చెప్పడానికి ఈ ఫోటోలే నిదర్శనం. కాగజ్‌నగర్ నుండి దహెగాం మండలకేంద్రానికి వెళ్లే దారిలో అందవెల్లి గ్రామ సమీపంలో ఉన్న పెద్దవాగు వంతెన శిథిలావస్థకు చేరి రెండేండ్లు కావస్తోంది. ఎలాగోలా ఒక సంవత్సరం పాటు నెట్టుకొచ్చిన ఈ వంతెన, గతేడాది మొత్తం కుప్పకూలింది. రెండేళ్ల క్రితం శిథిలావస్థకు చేరిన సమయంలోనే పాలకులు కొత్త వంతెన కోసం ప్రతిపాదనలు పంపి హుటాహుటిన నిధుల మంజూరు చేయించి పనులు ప్రారంభించాల్సి ఉండగా ఏడాది పాటు చోద్యం చూస్తూ ఉండిపోయారు. వంతెన మొత్తం కుప్పకూలాక కళ్లు తెరిచిన వీరు నిదానంగా పనులు ప్రారంభించి, ఇపుడు సాంకేతిక కారణాలను సాకుగా చూపుతూ ఈ ఏడాది కూడా వంతెన నిర్మాణం పూర్తి కావడం సాధ్యం కాదని చేతులెత్తేశారంటే ఈ పాలకుల పని తీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. 2021 వర్షాకాలంలో వంతెన పిల్లర్లు కుంగిపోవడంతో అప్పట్లో కొద్ది రోజుల పాటు భారీ వాహనాల రాకపోకలను నిలిపివేశారు. తర్వాత యధావిధిగా రాకపోకలకు అనుమతి ఇవ్వడంతో 2022, ఆగష్టులో వంతెన మరింత కుంగింది. అక్టోబర్‌లో పూర్తిగా నేలరాలింది. అప్పటి నుండి దహెగాం మండలకేంద్రానికి పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి. ఆ ఏడాది నవంబర్‌లో పెద్దవాగులో నుండి తాత్కాలిక రోడ్డు నిర్మించారు. 2023, వర్షాకాలం వచ్చే సరికి నూతన వంతెన నిర్మాణం చేపట్టాలని, లేనిపక్షంలో మళ్లీ వర్షాకాలంలో ఇబ్బందులు తప్పవని ప్రజలంతా గగ్గోలు పెట్టారు. అయినా ఈ మాటలు పాలకుల



తొలకరి వర్షానికి పూర్తిగా కొట్టుకుపోయిన తాత్కాలిక రోడ్డు

చెవికి ఎక్కలేదు. ఈ ఏడాది మేలో కురిసిన కొద్ది పాటి వర్షానికే ఈ తాత్కాలిక రోడ్డు కోతకు గురైంది. ప్రస్తుతం జులైలో కురిసిన తొలకరి వర్షాలకే ఈ తాత్కాలిక రోడ్డు పూర్తిగా కొట్టుకుపోయింది. ఫలితం మళ్లీ దహెగాం మండలకేంద్రానికి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.

సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శాంతి కుమారి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంకై టీఎస్‌యూటీఎఫ్ నిరంతర పోరాటం చేస్తోందని అన్ని యాజమాన్యాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శాంతి కుమారి డిమాండ్ చేశారు. శనివారం ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇందురావుతో కలిసి మండలంలోని గురుకులాలు, కేజీబీవీ, ఆశ్రమ, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం కనీసం శ్రద్ధ తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ గురుకుల ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్ల ప్రభుత్వం చొరవ చూపి వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన కేజీబీవీ బదిలీల్లో చాలామందికి అవకాశం రాలేదని ఖాళీ ఉన్న వాటిల్లో అవకాశం కల్పించాలని కోరారు. గురుకుల, కేజీబీవీ, ఆశ్రమ పాఠశాలల విధులు నిర్వహిస్తున్న గెస్ట్ , పార్ట్ టైం, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, సిఆర్టిలకు కనీస వేతనం ఇవ్వాలని, హెల్త్ కార్డులను మంజూరు చేయాలని రెగ్యులర్ వాళ్ళతో సమానంగా అన్ని రకాల సెలవులకు అర్హత కల్పించాలని కోరారు. వీరందరూ ఎప్పటినుండో పనిచేస్తున్నప్పటికీ కనీసం 12 నెలల వేతనం అమలు చేయకపోవడం దారుణం అన్నారు. ఏడు సంవత్సరాలుగా పదోన్నతులు బదిలీలు లేకపోవడంతో ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఉపాధ్యాయుల పదోన్నతులు లేకపోవడంతో మండల విద్యాధికారి స్థాయిలో విపరీతంగా ఖాళీలు ఉండి పర్యవేక్షణ కొరబడిందన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలల పని వేళలు మార్పు చేయాలని, గురుకులంలో పని ఒత్తిడి అధిక భారం తగ్గించాలన్నారు. అన్ని రకాల రెసిడెన్షియల్ పాఠశాలల్లో వార్డెన్లను, కేర్ టేకర్లను నియమించాలని అన్నారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఎంతటి పోరాటానికైనా తాము సిద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గురుకులాల కన్వీనర్ దూలం ఎల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు హేమంత్ షిండే, ప్రీతి, కోశాధికారి రమేష్, జిల్లా కార్యదర్శి సుభాష్, జిల్లా కమిటీ సభ్యుడు ఉషన్న, మండల బాధ్యులు ఉపేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీసీ జనగణన కోసం ప్రజలు ఉద్యమించాలి

- ఈ నెల 16న మంచిర్యాలలో నిరసన దీక్ష

నవతెలంగాణ-హాజీపూర్

దేశంలో మెజార్టీగా ఉన్న బీసీ ప్రజలకు సంక్షేమ ఫలితాలు సరిగ్గా దక్కాలంటే కేంద్ర ప్రభుత్వం తక్షణమే బీసీ జనాభా లెక్కలు సేకరించాలని వివిధ బీసీ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. బీసీ జనగణన అంశంపై బీసీ సంఘాల ఐక్యవేదిక శనివారం రోజున మంచిర్యాలలో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. బీసీల జనాభా లెక్కలు తేలితేనే రిజర్వేషన్లు, ఇతర సంక్షేమ ఫలాలు బీసీ ప్రజలకు న్యాయంగా దక్కుతాయని వారు పేర్కొన్నారు. 1931లో చివరిసారి బీసీల లెక్కలు తీయగా స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. కేంద్రంలోని నరేంద్రమోడి ప్రభుత్వం పార్లమెంటు సాక్షిగా బీసీ జన గణన చేపడతామని హామీనిచ్చి అగ్రవర్ణాల ఒత్తిళ్లకు తలొగ్గి బీసీ జనగణన చేయలేమని ప్రకటించిందని విమర్శించారు. బీహార్ లోని నితీష్ కుమార్ ప్రభుత్వం బీసీ జనగణన చేపడితే అగ్రవర్ణ దురహంకారులు కోర్టుకెక్కి నిలుపుదల చేయించారని తెలిపారు. బీసీ జనగణన కేంద్రమే చేపట్టాలని సుప్రీంకోర్టు సైతం తేల్చి చెప్పిందని వారు గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే బీసీ జనగణన చేపట్టేలా దేశవ్యాప్తంగా ఉన్న బీసీలు



ఉద్యమిస్తున్నారని, మంచిర్యాల జిల్లాలోనూ బీసీ వర్గాల ప్రజలు ఐక్యంగా ఉద్యమించి బీసీ జనగణను సాధించుకోవాలని వారు పిలుపునిచ్చారు. మండల కమిషన్ సిఫార్సులు పూర్తిగా అమలు చేసి బీసీల సంక్షేమానికి నిర్దిష్ట చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. బీసీ జనగణనను సాధించే దిశలో మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఈ నెల 16 తేదిన బీసీ ఐక్య వేదిక అధ్వర్యంలో నిరసన దీక్ష ఉంటుందని, జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ వర్గాల ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఆ దీక్షకు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక కన్వీనర్ వడ్డేపల్లి మనోహర్, సామాజిక న్యాయవేదిక కన్వీనర్ రంగు రాజేశం, సీనియర్ బీసీ నాయకులు కనుకుంట్ల మల్లయ్య, గాండ్ల తిలకేశ్వర సంఘం జిల్లా అధ్యక్షులు బుద్ధి చంద్రమౌళి, సీనియర్ న్యాయవాది కర్రె లచ్చన్న, మేరు సంఘం జిల్లా నాయకులు మాడిచెట్టి సత్యనారాయణ, గొల్ల కురుమ హక్కుల సంఘం నాయకులు రాజన్న యాదవ్, బీసీ నాయకులు బోనగిరి రాజారెడ్డి, చలమల్ల అంజయ్య, సురేంద్ర చారి, ముస్కెచందర్, రవికుమార్, సత్యనారాయణ, చంద్రయ్య, మొగిలి లక్ష్మణ్, సాలిగామ మల్లేష్, రాజశేఖర్ పాల్గొన్నారు.

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల ధర్నా

నవతెలంగాణ - రెబ్బెన

బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి జీఎం కార్యాలయం ముందు శనివారం కాంట్రాక్టు కార్మికులు ధర్నా నిర్వహించి అనంతరం జీఎం దేవేందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు కార్మికుల సంఘం ఉపాధ్యక్షుడు ఎ ఓదెలు మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమ్మె కాలంలో జరిగిన ఒప్పందం వెంటనే అమలుచేయాలని, 2021 ఏప్రిల్, అక్టోబర్ 2022 ఏప్రిల్‌లో పెరిగిన డీడీఏ, పెండింగ్‌లను ఏరియర్స్ వెంటనే చెల్లించాలని, నర్సరీ కార్మికులకు అగ్రికల్చర్ జీఓ ప్రకారం కనీస వేతనాలు, బోనస్ చెల్లించాలన్నారు. సీఎంపీఎఫ్ వెంటనే అమలుచేయాలని, కాంట్రాక్టు కార్మికులందరికి ప్రతినెల ఏడో తేదీలోపు వేతనం స్లిప్పులు ఇచ్చి వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతినెల కార్మికుల వేతనాల నుండి కట్ చేస్తున్న సీఎంపీఎఫ్ వివరాలు తెలియజేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు సంబంధించిన అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, అనేకసార్లు రాతపూర్వకంగా జీఎంకు వినతిపత్రం ఇచ్చినప్పటికీ సమస్యలు పరిష్కారం కావడంలేదన్నారు. గోలేటి సీహెచ్‌పీలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు హౌజ్ క్లీనింగ్, అబ్బాపూర్ క్యాంటీన్, స్టోర్లలో పనిచేస్తున్న లోడింగ్, అన్‌లోడింగ్ కాంట్రాక్టు కార్మికులు,



ఖైరిగూడ షిప్టు కార్మికులకు సంబంధించిన 2021 ఏరియర్స్ ఇప్పటివరకు చెల్లించలేదని, సివిల్ డీజీఎం సతీష్‌బాబుకు ఫిబ్రవరిలో వినతి పెట్టి విజ్ఞప్తి చేసినప్పటికీ అమలుచేయలేదన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సిద్దెంకి సత్తయ్య, లోకేష్, ప్రశాంత్, ప్రవీన్, విజయ్, వెంకటేశ్, చిన్నుబాయి, శారద, అనిత, ధర్మారావు, రవి పాల్గొన్నారు.

సీసీ రోడ్లు, మురికి కాలువ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నస్పూర్

మున్సిపాలిటీ పరిధిలోని 3వ, 4వ వార్డులలో నిర్మించనున్న సీసీ రోడ్లు, మురికి కాలువ పనులకు శనివారం మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం డీఎంఎఫ్టీ నిధులతో మూడవ వార్డులో రూ.46 లక్షలు, నాలుగో వార్డులో రూ.21 లక్షలతో సీసీ రోడ్లు, మురుగు కాల్వ నిర్మాణాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఈ సంపల్లి ప్రభాకర్, వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్, కౌన్సిలర్లు పంబల గంగ, బడికే లక్ష్మి, పూదరి కుమార్, నస్పూర్ పట్టణ అధ్యక్షుడు సుబ్బయ్య, పట్టణ కార్యదర్శి మెరుగు పవన్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షుడు సంతోష్‌చారి, మాజీ సర్పంచ్ రావు, మల్లెత్తుల రాజేంద్రపాణి, 3వ వార్డు అధ్యక్షులు జక్కుల కుమార్, 12వ వార్డు అధ్యక్షులు అడ్లకొండ రవి, 17వ వార్డు అధ్యక్షులు రఫీక్ ఖాన్ పాల్గొన్నారు.

అప్పుల బాధతో ఉరేసుకొని మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ-బెజ్జూర్

అప్పుల బాధతో ఉరివేసుకొని మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం రాత్రి మండలంలో చోటుచేసుకుంది. శనివారం ఎస్సై వెంకటేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన దేవనాత్ ప్రియాంక(28) అనే మహిళ అప్పుల బాధతో శుక్రవారం రాత్రి ఉరివేసుకుంది. మృతురాలు తన భర్త తుషార్ మండల్‌కు గతంలో యాక్సిడెంట్ కావడంతో భర్త వైద్యం కోసం అప్పులు చేయడం, భర్త కోమాలో ఉండడంతో అప్పులు బాధ భరించలేక రాత్రి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తండ్రి తారక్ మండల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై పేర్కొన్నారు. మృతురాలికి భర్త, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

షేర్ హోల్డర్లను పెంచుకోవాలి



నవతెలంగాణ-కెరమెరి

రాబోవు రోజుల్లో షేర్ హోల్డర్లను పెంచుకోవాలని నాబార్డు డీడీఎం అబ్దుల్ రావుఫ్ అన్నారు. శనివారం మండలంలోని సాకడ గ్రామంలో ఏర్పాటు చేసిన ఆర్గానిక్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీని సందర్శించి, ఆర్గానిక్ రైతులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కంపెనీ పని తీరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. కంపెనీ బోర్డు చేస్తున్న సభ్యుల కృషిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు సేంద్రీయ ఎరువుల వాడకంపై అవగాహన కల్పించారు. షేర్ హోల్డర్స్‌ని పెంచడంతో కంపెనీ ద్వారా వ్యవసాయ ఇన్‌పుట్స్ బిజినెస్‌ని అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. కంపెనీ ప్రారంభించిన నాటి నుండి క్రమం తప్పకుండా బోర్డు సమావేశాలకు హాజరైనటువంటి ఆర్గానిక్ రైతులకు శాలువతో సన్మానం చేశారు. అనంతరం స్థానిక ఎంపీపీ పెందూర్ మోతీరాం, ఝరి సర్పంచ్ కుంరం నాణేశ్వర్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నాబార్డు సహాయ మేనేజర్ అనంతగిరి, చేత్న ఆర్గానిక్ సంస్థ రిజినల్ కోఆర్డినేటర్ దాసండ్ల ప్రభాకర్, చైర్మన్ సిడం జంగు, కంపెనీ సీఈఓ రాజు కుమార్, కంపెనీ సీఈఓ మొహమ్మద్ ముజీబ్, అకౌంటెంట్ మెడి దీప, ఫీల్డ్ కోఆర్డినేటర్ సిడం చందు, కంపెనీ బోర్డ్ సభ్యులు, మొహర్లే వెంకట్రావు, కుర్సెంగా రాజు, మెస్రం షేకు, జూగదిరావు, గంగారం పాల్గొన్నారు.

మోడీ రాకకు వ్యతిరేకంగా గనులపై నల్ల బ్యాడ్జీలతో నిరసన



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

ప్రధాని నరేంద్ర మోడీ వరంగల్ పర్యటనకు వ్యతిరేకంగా శనివారం ఆర్‌కే-1ఏ, ఆర్‌కే సీహెచ్‌పీ, ఆర్‌కే ఓసీపీ గనులపై (ఎస్సిడబ్ల్యూయూ) ఏఐటీయూసీ జనరల్ సెక్రటరీ వాసిరెడ్డి సీతారామయ్య పిలుపు మేరకు ఏఐటీయూసీ నాయకులు, కార్మికులు నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులు కష్టపడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కుదించి 4 కోడ్లుగా మార్చడం అత్యంత దుర్మార్గ చర్య అని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను అదాని, అంబానీ లాంటి బడా ప్రయివేట్ పారిశ్రామిక వ్యక్తులకు కట్టబెట్టి, ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా ప్రయివేట్ పరం చేయాలనీ చూస్తున్నదని అన్నారు. ఇప్పటికయినా ఈ తీరు మార్చుకోకపోతే కార్మిక సోదరులను అందరిని ఏకతాటిపైకి తీసుకువచ్చి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు చేసి అవసరం ఐతే సమ్మెలు కూడా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఏఐటీయూసీ అధ్యక్షులు ఎండీ అక్బర్ అలీ, బ్రాంచి ఉపాధ్యక్షులు ఇప్పకాయల లింగయ్య, ఫిట్ సెక్రటరీలు సురమళ్ళ వినయ్, ఏ.సంజీవ్, ఏ.ఆంజనేయులు, ఏఐటీయూసీ సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ గోవిందుల రమేష్, ఫిట్ కమిటీ సభ్యులు గాజుల రాయమల్లు, సుంకరి గట్టయ్య, గోత్త గిరిప్రసాద్, చెంద్రకాని రమేష్, ఏలూరి శ్రీనివాస్, నల్లగొని నరేష్, తాండ్ర రాంశంకర్, కార్మికులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల రాస్తారోకో



నవతెలంగాణ-రెబ్బెన

గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె మూడో రోజుకు చేరుకున్న సందర్భంగా మండలకేంద్రంలో జేఏసీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగె ఉపేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీఓ 51ని వెంటనే సవరించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి జీఓ నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మూడు రోజులుగా గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా బాధాకరమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమ్మె నివారణకు చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను అమలుచేయకుండా శ్రమదోపిడికి గురిచేస్తుందని, న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం గ్రామ పంచాయతీ కార్మికులు అలుపెరగని పోరాటం చేశారని, రాష్ట్ర సాధనలో అత్యంత కీలకపాత్ర పోషించారన్నారు. కార్మిక చట్టాలను అమలుచేయకుండా కార్మికులను వెట్టిచాకిరికి గురిచేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు సుధాకర్, రమేష్, శ్రీనివాస్, లక్ష్మి వెంకటేష్, దేవాజీ, మహేందర్ పాల్గొన్నారు.

బోనాలకు సిద్ధమైన కోలిపుర బద్ది పోచమ్మ ఆలయం

- ఈనెల 17న అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ పట్టణంలోని కోలిపురకాలనిలోని శతాబ్దాల చరిత్ర కలిగిన వేములవాడ బద్ది పోచమ్మగా ప్రసిద్ధిగాంచిన కోలిపుర బద్ది పోచమ్మ ఆలయము ఆషాఢ మాసం బోనాల సందర్భంగా సిద్ధమైంది. గత రెండున్నర సంవత్సరాల నుండి అమ్మవారి క్యాలెండర్లను, కరపత్రాలను పంచుతూ విస్తృత ప్రచారం చేస్తున్నారు. వేములవాడ బద్ది పోచమ్మగా ప్రసిద్ధిగాంచిన ఈ అమ్మవారికి ప్రతి ఇంటి నుండి బోనం సమర్పించాలని కోరుతున్నారు. గత సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా అమ్మవారి ఆలయంలో అన్నదాన కార్యక్రమం ఈనెల 17న సోమవారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా ఆలయ కమిటీ సభ్యులు చంద్రశేఖర్, సంతోష్ కుమార్, రాకేష్, రవీందర్ కోరారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

నవతెలంగాణ-నార్నూర్



మండలంలోని బేతాల్‌గూడ గ్రామ పంచాయతీ సోనాపూర్‌లో శనివారం వైద్యసిబ్బంది సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఇంటింటా ర్యాపిడ్ ఫీవర్ సర్వే చేపట్టారు. వైద్యశిబిరంలో 25 మంది గర్భిణీలకు, చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. అనంతరం హెల్త్ సూపర్‌వైజర్ చరణ్‌దాస్ మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కలుషిత ఆహారం నీరు తీసుకోవద్దని వేడి ఆహారాన్ని తీసుకోవాలని కోరారు. వైద్యశిబిరంలో వైద్య సిబ్బంది అదీప్, మాన్కుబాయి, విమల ఉన్నారు.

నాల్గో తరగతి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-ఉట్నూర్

ఐటీడీఏ పరిధిలో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు కోరారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్‌కు వెళ్లి మంత్రి హరీశ్‌రావును కలిసి వినతిపత్రం అందించినట్లు ఈ సంఘం నాయకులు నారాయణ, శ్రీనివాస్, సాకత్, వినాయక్ తెలిపారు. ఐటీడీఏ పరిధిలో వివిధ విభాగాల్లో పని చేస్తున్న ఉద్యోగులకు గత 6 నెలల నుంచి వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. ఉమ్మడి జిల్లాలో పార్ట్‌టైం, రోజు వారి కార్మికులందరిని పర్మినేంట్ చేయాలని, ఈ కార్మికులందరికి కనీస వేతనం అమలు చేసి, అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరినట్లు పేర్కొన్నారు. ఈ సమస్యలపై మంత్రి హరీశ్‌రావు స్పందించి సమస్యల సాధనకు కృషి చేస్తానని హామి ఇచ్చినట్లు వారు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో నాయకులు ఉన్నారు.

15న కేంద్ర కార్మిక సంఘాల సదస్సు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



ఆదిలాబాద్‌లోని సీపీఐ కార్యాలయంలో ఏఐటీయూసీ జిల్లా సమితి ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ ఆధ్వర్యంలో శనివారం కేంద్రం కార్మిక సంఘాల జిల్లా సమావేశం నిర్వహించారు. దీనికి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి విలాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈనెల 15న జిల్లాలోని కేంద్ర కార్మిక సంఘాల సదస్సు నిర్వహించుకోవాలని సమావేశంలో తీర్మానించారని ఆయన తెలిపారు. కార్మికులు కార్మిక నాయకులు ఎన్నో పోరాటాలు ఎన్నో త్యాగాలు చేసి 44 చట్టాలను సాధిస్తే, వాటిని కేంద్ర ప్రభుత్వం 4 కోడ్‌లుగా విభజించి కార్మికులను నట్టేట ముంచే ఆలోచనలో భాగంగా స్వదేశీ విదేశీ కార్పొరేట్ శక్తులకు దేశాన్ని కట్టబెట్టే కుట్ర రాజకీయం చేస్తుందన్నారు. ఈ కుట్ర పన్నడాన్ని కేంద్ర కార్మిక సంఘాలుగా ఏకతాటిపైకి వచ్చి కేంద్ర ప్రభుత్వ ఆలోచనలను వ్యతిరేకిస్తూ తిప్పి కొట్టాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఈ సమావేశంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద నివారణకు చర్యలు చేపడుతున్నాం

- ఆదిలాబాద్ ఎస్పీ డి.ఉదయ్ కుమార్‌రెడ్డి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

గుడిహత్నూర్ మండలంలోని మేకలగండి వద్ద శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎస్పీ డి.ఉదయ్ కుమార్‌రెడ్డి, ఉట్నూర్ డీఎస్పీతో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రమాదం జరిగిన తీరును తెలుసుకున్నారు. ప్రమాదానికి కారణం అతివేగమేనని అన్నారు. గుడిహత్నూర్ నుండి ఆదిలాబాద్ వరకు గల జాతీయ రహదారి ఎన్నో మలుపులతో కూడుకొని ఉన్నందున ఎగువ ప్రాంతం నుండి దిగువ ప్రాంతానికి వచ్చే క్రమంలో భారీ వాహనదారులు ఇంధనం పొదుపు చేయాలనే ఉద్దేశంతో వాహనాలను న్యూట్రల్లో ఉంచి నడపడం ప్రమాదానికి గురిచేస్తుందని తెలిపారు. వీటిని అరికట్టడానికి జిల్లా పోలీసు వ్యవస్థ సాయంత్రం సమయాలలో ఎక్కువగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ, ప్రమాదాల ఎక్కువగా జరుగుతున్న ప్రదేశాలను గుర్తించి ప్రమాద నివారణకు హెచ్చరిక బోర్డులు, రోడ్డుపై రంబుల్ స్ట్రిప్స్‌ను ఏర్పాటు చేసే విధంగా సంబంధిత అధికారులకు సూచించారు. మూడు నెలలకు ఒకసారి జరిగే రోడ్డు ప్రమాద నివారణ సమావేశాలలో నివేదికలను సమర్పించినట్లు తెలిపారు. గత పది సంవత్సరాలలో జరిగిన రోడ్డు ప్రమాదాలను జరిగిన ప్రదేశాలను గుర్తించి, రోడ్డుపై సాంకేతికంగా ఎటువంటి లోపాలు ఉన్నా వాటిని నివృత్తి చేసే విధంగా నివారణ చర్యలను తీసుకునేలా అధికారులను ప్రోత్సహిస్తున్నట్టు తెలియజేశారు. గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరంలో ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గుముఖం పట్టిందని తెలియజేశారు. రోడ్డు ప్రమాదాలకు గురి కాకుండా ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, ఆటోలు అతివేగంతో వాహనాన్ని నడపకూడదని సూచించారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు ఎల్లవేళలా పాటించినప్పుడు ప్రమాదాల సంఖ్యను తగ్గించవచ్చు అన్నారు. భారీ వాహనదారులకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలను నివారించే దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాలకు గల కారణాలను తెలుసుకొని నేషనల్ హైవే అథారిటీ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ ప్రమాదం చేసిన వాహనాన్ని అతి త్వరలో గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ డీఎస్పీ సీహెచ్ నాగేందర్, ఉట్నూర్ సర్కిల్ సీఐ రామకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న డిమాండ్



నవతెలంగాణ-ఇచ్చోడ

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కార్మికుల నిరవధిక సమ్మె 3వ రోజున సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు గ్రామ ప్రజలకు కరోనా సందర్భంగా అనేక సేవలందించినటువంటి చరిత్ర ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, లేని పక్షంలో ఇందిరా పార్క్ వద్ద ధర్నా చేయడంతో పాటు ప్రగతి భవన్‌ను ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పవార్ జితేందర్, గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షులు రాజేశ్వర్, గుడిహత్నూర్ అధ్యక్షులు జైవంత్, మండల నాయకులు భారత, రవి, రాము, ఉత్తమ్, ఆశన్న, రాజేశ్వర్ పాల్గొన్నారు.

కడెం : రాష్ట్రవ్యాప్తంగా జీపీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మె మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం నందు నిర్వహిస్తున్న జీపీ కార్మికుల సమ్మెలో జీపీ కార్మికులు మాట్లాడుతూ జులై 6వ తేదీ నుండి జీపీ కార్మికులు విధులు బహిష్కరించి, పూర్తిస్థాయిలో సమ్మెలో దిగినట్టు తెలుపగా కొందరు పంచాయతీ కార్యదర్శులు కొన్ని జీపీల్లో జీపీ కార్మికులు విధులు నిర్వహిస్తున్నట్టు ప్రభుత్వానికి తప్పుడు సమాచారం ఇస్తున్నారని వారు అన్నారు. ఇప్పటికైనా వారి శ్రమను గుర్తించి, కనీస వేతనం అమలు చేయాలని ప్రతి నెల వేతనం అందజేయాలని కోరారు. లేనిపక్షంలో ఈ సమ్మెను ఇలానే ముందుకు కొనసాగిస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల మహేష్, బలే నర్సయ్య, బొమ్మెన రాములు, చకటి కిరణ్, నల్వాల గంగాధర్, గజ్జల గంగవ్వ, సుద్దాల నర్సవ్వ, రమేష్, రాజమౌళి, వేల్పుల రాజు, కట్ట ఉశన్న పాల్గొన్నారు.

ఘనంగా గురుపూజోత్సవం

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్



తపస్ ఆదిలాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం శ్రీ మాధవ నిలయంలో ఘనంగా గురుపూజోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వృత్తినే దైవంగా భావిస్తూ, ఉపాధ్యాయ వృత్తిలో విశేషమైన సేవలందిస్తున్న 30మంది గురువులను సంఘ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యవక్తగా పాల్గొన్న తెలంగాణ ప్రాంత సహసేవ ప్రముఖ్ బలవత్రి గణేష్ మాట్లాడుతూ వేదాలని విభజించి, అష్టాదశ మహాపురాణోపపురాణాలను ఏర్పరచి, మహాభారతేతిహాసాన్ని రచించి మహాభాగవతాన్ని ప్రసాదించి, బ్రహ్మసూత్రాలను నిర్మించి కర్మజ్ఞాన భక్తి మార్గాలను ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి వ్యాస మహర్షి అని, వ్యాస మహర్షిణి ఆదర్శంగా తీసుకొని సమాజంలో ఉన్న అంధకారాన్ని తొలగించాల్సిన గురుతర బాధ్యత గురువులపై ఉందన్నారు. గురువులందరూ ఆదర్శవంతమైన జీవితం గడపాలని, గురువు పైనే సమాజ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని, ఒక వ్యక్తి ఉన్నత స్థానానికి చేరాడు అంటే గురువే కారణమని కావున తల్లిదండ్రులు గురువులు నిత్య స్మరణీయులని గురువుల గొప్పతనాన్ని కొనియాడారు. భారతదేశం ఆర్యభట్ట, చరకుడు, సుశ్రుతుడు, ధన్వంతరి, సివి రామన్, జగదీష్ చంద్రబోస్, సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి గొప్ప గురువులని ప్రపంచానికి అందించిందని వారి బాటలో ఉపాధ్యాయులందరూ నడిచి విద్యార్థులను అత్యున్నత స్థాయికి తేవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సునీల్ చౌహాన్, వలబోజు గోపికృష్ణ, ఆర్థిక కార్యదర్శి బచ్చువార్ నారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు మెట్పల్లి గోపాల క్రిష్ణ,యాదవ్ రావ్,మనోజ్ రెడ్డి,బత్తుల గంగాధర్, సింగాజి శ్రీనివాస్, వెంకట్రాంరెడ్డి, గోమంత్ రెడ్డి, విట్టల్ రావ్, నరేష్ తపస్ ఆదిలాబాద్ అర్బన్,బోథ్, బజారత్నూర్, నేరడిగొండ, ఇంద్రవెల్లి, నార్నూర్, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

గిరిజనుల కల సాకారం

నవతెలంగాణ-సిరికొండ

ఎన్నో ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న గిరిజనుల కలను సీఎం కేసీఆర్ సాకారం చేశారని ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీర రేఖ శ్యామ్ నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రానికి సమీపంలో ఉన్న రైతు వేదికలో మండలంలోని 516 మంది లబ్దిదారులకు పోడుపట్టాలను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు ఎన్నో ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్నటువంటి సమస్యను, పోడు కష్టాలు తీర్చిన సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉండాలని అన్నారు. దేశంలో ఎక్కడ లేని, రైతు సంక్షేమ పథకాలను మన రాష్ట్రంలో అమలవుతున్నాయని అన్నారు. పోడు భూములకు కూడా త్రీఫేజ్ కరెంటు, రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు కూడా వర్తిస్తాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అనేక సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని అన్నారు. పనిచేసే ప్రభుత్వాన్ని మరిచిపోకుండా, రానున్న ఎన్నికల్లో ఆదరించాలని కోరారు. గ్రామాల్లోకి కొన్ని పార్టీల నాయకులు వచ్చి ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. గిరిజనేతరులకు కూడా పోడు పట్టాలు ఇవ్వాలని పలువురు విన్నవించారు. ఈ కార్యక్రమంలో సిరికొండ, ఇంద్రవెల్లి ఎంపీపీలు అమృత్‌రావు, శోభబాయి ఎంపీడీఓ సురేష్, ఎంపీఓ అఖిల్ కుమార్, నాయకులు బషీర్, బాలాజీ, సునీల్, బిక్కు, అనిల్, విఠల్ పాల్గొన్నారు.

మటన్ మార్కెట్‌ను సందర్శించిన డీఎల్ఎస్ఏ కార్యదర్శి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ ఓల్డ్ బస్టాండ్‌లోని మటన్ మార్కెట్‌ను జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి క్షమా దేశ్‌పాండే శనివారం సందర్శించారు. మార్కెట్‌లోనే మేకలను వధించడం, రోడ్డుపై మేకల విక్రయాల దృష్ట్యా స్థానిక ప్రజల ఫిర్యాదుతో ఆమె మార్కెట్‌ను సందర్శించి అక్కడి పరిస్థితిపై ఆరా తీశారు. స్థానికులు డాక్టర్ ప్రఫుల్ వర్ఖే దంపతులు, సోమ రవి, దినేష్ కుమార్ మాటోలియా, రాజేశ్వర్, డాక్టర్ రామకృష్ణారెడ్డి, దేవేందర్‌సింగ్ ఆమెకు స్థానికంగా వివరించారు.

ద్విచక్ర వాహనాల దహనం

నవతెలంగాణ-ఖానాపూర్‌రూరల్



పట్టణంలోని విద్యానగర్ కాలనీకి చెందిన పంచాల శంకర్ తన రెండు ద్విచక్ర వాహనాలను ఇంటి పక్కనే ఉన్న మైదానంలో శుక్రవారం పార్కింగ్ చేసి పెట్టాడు. అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఆరుబయట పార్కింగ్ చేసి ఉంచిన ఒక స్కూటీ, ఒక బైక్‌లను దహనం చేశారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై శంకర్ తెలిపారు.

గిరిజన యువకునిపై మూత్ర విసర్జన చేసిన నాయకుడిని కఠినంగా శిక్షించాలి



నవతెలంగాణ-ఉట్నూర్

మధ్యప్రదేశ్‌లోని గిరిజన యువకునిపై మూత్ర విసర్జన చేసిన బీజేపీ నాయకున్ని కఠినంగా శిక్షించాలని ఏఐసీసీ గిరిజన విభాగం కోఆర్డినేటర్ కోట్నాక్ తిరుపతి డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులు చేస్తున్న దాడులను నిరసిస్తూ శనివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ప్రధాని మోడి ఫ్లెక్సీ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఘటన జరిగి కొన్ని రోజులు అవుతున్న నేటి వరకు ఆ నాయకునిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆదివాసులు అంటే బీజేపీకి చిన్నచూపేనని ప్రశ్నించారు. ఘటనకు పాల్పడిన నాయకుడిని పట్టుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర గిరిజన విభాగం ఉపాధ్యక్షుడు భరత్‌చౌవాన్, రాష్ట్ర ఎస్సీ విభాగం ఉపాధ్యక్షుడు కొమ్ము విజయ్, మండల అధ్యక్షులు కోమటిరెడ్డి మల్లారెడ్డి, ఖానాపూర్ నియోజకవర్గ నాయకులు పుర్క బాపురావు, పట్టణ అధ్యక్షులు భూమేష్ ఉన్నారు.

ఘనంగా ముందస్తు బోనాల వేడుకలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పలు పాఠశాలల్లో ముందస్తు బోనాల వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. బోనాల పాటలపై విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. స్థానిక ప్రగతి, సి. రాంరెడ్డి మెమోరియల్ పాఠశాలల్లో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులకు సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన కల్పించేలా కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బోనాల విశిష్టతను వివరించారు.

పేదల పెన్నిధి సీఎం కేసీఆర్

నవతెలంగాణ-ఉట్నూర్

పేద ప్రజలకు కష్టకాలంలోను సీఎంకేసీఆర్ సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నారని ఎమ్మెల్యే రేఖా నాయక్ అన్నారు. శనివారం మండలంలోని పలువురు బాధితులకు రూ.లక్ష 57వేలకు సంబంధించిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పేద ప్రజలకు ఎంతగానో ఆర్థికంగా తోడ్పడుతుందని పేర్కొన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కేసీఆర్ ప్రభుత్వం నిరంతరంగా కొరుకుంటుందన్నారు. ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్, వైస్ ఎంపీపీ బాలాజీ, పార్టీ మండల అధ్యక్షుడు కందుకురి రమేష్, నాయకులు పోశన్న, సతీష్, వెంకటేశ్ ఉన్నారు.

కేంద్రం నిర్లక్ష్యంతోనే రైలు ప్రమాదాలు

నవతెలంగాణ-ఖానాపూర్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే దేశంలో రైలు ప్రమాదాలు జరుగుతున్నాయని లంబాడ హక్కుల పోరాట సమితి నిర్మల్ జిల్లా అధ్యక్షులు బాణావత్ గోవింద్ నాయక్ ఆరోపించారు. శనివారం ఖానాపూర్ పట్టణంలో స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో భువనగిరి జిల్లా పగిడిపల్లి, బొమ్మాయిపల్లి మధ్య సికింద్రాబాద్ వస్తున్న ఫలక్‌నూమ ఎక్స్‌ప్రెస్‌లో మంటలు చెలరేగి బోగిలు కాలిపోవడం బాధాకరమని అన్నారు. ప్రమాదంలో కొంతమంది ప్రయాణికుల సర్టిఫికెట్స్ సామాగ్రి తదితరులు కాలిపోయాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైల్వే శాఖ పట్ల అనుసరిస్తున్న నిర్లక్ష్యమే ఈ ప్రమాదానికి కారణమని ఆరోపించారు. రైల్వే లైన్లు సిగ్నల్స్ వ్యవస్థ ట్రక్కుల ఆధునికరణ బోగిలా మరమ్మత్తులు చేపట్టకపోవడంతోనే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఖాళీగా ఉన్న లక్షలాది ఉద్యోగలను భర్తీ చేయకపోవడం కూడా మరొక కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాదవ్ అశోక్ నాయక్, సూర్యకాంత్ కాంబ్లీ పాల్గొన్నారు.

ఈనెల 11న పోస్టర్ తయారీ పోటీలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 11న ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఉన్నత పాఠశాల విద్యార్థులకు పోస్టర్ తయారీ పోటీలు నిర్వహించనున్నట్టు డీఈఓ ప్రణీత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 11న ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నం.2లో సురక్షితమైన ఇంటర్నెట్ వినియోగం, ప్రపంచ పర్యావరణం-దాని పరిరక్షణ అంశాలపై పోటీలు ఉంటాయని తెలిపారు. ఉన్నత పాఠశాలల నుంచి ఇద్దరు విద్యార్థులు తప్పనిసరిగా పాల్గొనాలని తెలియజేశారు.

కాంగ్రెస్ మండల నూతన అధ్యక్షుడికి సన్మానం



నవతెలంగాణ-కడెం

కాంగ్రెస్ పార్టీ మండల నూతన అధ్యక్షుడు తుమ్మల మల్లేష్ యాదవ్‌ను శనివారం మండల కేంద్రంలోని స్థానిక రిసార్టులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వెడ్మా భోజ్జు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ముందుగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు దుర్గా భవాని, వాజిద్, భూషణ్, బబ్లూ, కుమ్మరి రమేష్, మెరుగు రవీందర్‌రెడ్డి, జక్కుల శ్రీను, కొప్పుల రమేష్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

నవతెలంగాణ-జైనథ్

సీజనల్ వ్యాధులపై పీహెచ్‌సీ వైద్యురాలు నాయనత అవగాహన కల్పించారు. శనివారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో అంగన్‌వాడీ టీచర్స్‌కి, ఏఎన్‌ఎంలకు అవగాహన కల్పించారు. సీజనల్‌గా వచ్చే వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న ఆలయ తాత్కాలిక ఉద్యోగి

నవతెలంగాణ-బాసర

సరస్వతి అమ్మవారి అన్నదాన సత్రంలో శనివారం భక్తురాలు మర్చిపోయిన సెల్ పోన్ అందించి, తాత్కాలిక ఉద్యోగి నిజాయితీ చాటుకున్నాడు. మధ్యాహ్నం అన్నదాన సత్రంలో హైదరాబాద్‌కు చెందిన భక్తురాలు అమ్మవారి ప్రసాదం స్వీకరించి, బయటకు వెళ్లిపోయింది. తన సెల్‌ఫోన్ అక్కడే మరిచిపోవడంతో గమనించిన ఆలయ తాత్కాలిక ఉద్యోగి భక్తురాలికీ ఆలయ అన్నదాన ఇన్‌చార్జి అధికారి నారాయణ పటేల్ సమక్షంలో అందజేశారు.

కొనసాగుతున్న ఆర్జీయూకేటీ కౌన్సెలింగ్

నవతెలంగాణ-బాసర

ఆర్జీయూకేటీ యూనివర్సిటీలో ప్రవేశాలకు కౌన్సెలింగ్ కొనసాగుతుంది. రెండో రోజు శనివారం 500మంది విద్యార్థులకు గాను, 451 మంది విద్యార్థులు కౌన్సెలింగ్ హాజరు కాగా, 49 మంది విద్యార్థులు కౌన్సెలింగ్‌కు గైర్హాజరైనట్లు డైరెక్టర్ సతీష్ కుమార్ తెలిపారు.

గురుకుల పాఠశాల ఎస్‌ఎంసీ కమిటీ ఏర్పాటు

నవతెలంగాణ-సారంగాపూర్



మండలంలోని జామ్ సాంఘిక గురుకుల పాఠశాలలో శనివారం ప్రిన్సిపాల్ రమాకళ్యాణి ఆధ్వర్యంలో తల్లిదండ్రుల నూతన కమిటీ ఏర్పాటు చేశారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కమిటీ బాధ్యతలు వివరించారు. నూతన కమిటీ అధ్యక్షులుగా ప్రభాకర్, సభ్యులుగా రాము, భోజన్న, సునీత, లక్ష్మీ, శంకర్, శ్రీనివాస్, జాన్సింగ్, రాజశేఖర్, భూమేష్,లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ నా బాధ్యత సక్రమంగా నిర్వహిస్తానని, పిల్లల తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎప్పటికప్పుడు విద్యార్థుల బాగోగులు తెలుసుకుంటూ పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోడు భూముల పట్టాల పంపిణీ



నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

మండలంలోని చిట్యాల బోరి గ్రామంలో శనివారం పోడు భూముల పట్టాలను ఎంపీపీ గండ్రత్ రమేష్ పంపిణీ చేశారు. అనంతరం సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే జోగు రామన్న చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్లాడి పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి, అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. చిట్యాల బోరి గ్రామంలో 60 మందికి పోడు భూముల పట్టాలు పంపిణీ చేశారు. మరో 20 పోడు పట్టాలు రావాల్సి ఉన్నాయని అన్నారు. కొత్తగా ఏర్పడిన గిరిజన గ్రామాల్లో రోడ్లు, మురికి కాలువలు అనేక అభివృద్ధి చేశామని అన్నారు. చింతగూడ నుంచి చిట్యాలబోరి గ్రామానికి కచ్‌కంటి నుంచి చిట్యాలబోరి వరకు బీటీ రోడ్డు, బ్రిడ్జి అతి త్వరలోనే నిర్మాణం చేసుకుంటామని అన్నారు. మళ్లీ సీఎం కేసీఆర్‌ను, ఎమ్మెల్యే జోగు రామన్నను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జంగు పటేల్, సర్పంచ్లు కుమ్ర లక్ష్మీబాయి వసంత్, పెందూర్ గంగారాం, పీఏసీఎస్ చైర్మెన్ పరమేశ్వర్, బీఆర్ఎస్ నాయకులు సెవ్వ జగదీష్ యాదవ్, కుమ్ర రాజు, మల్లేష్, తానాజీ, పంచాయతి సెక్రటరీ లింగ్విత, చిట్యాలబోరి గ్రామస్తులు పాల్గొన్నారు.

గిరిజన ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-ఉట్నూర్



గిరిజన సంక్షేమ శాఖలోని ఆశ్రమాల్లోని సమస్యలను పరిష్కరించడంతో పాటుగా ఉపాధ్యాయుల సమస్యలను సైతం పరిష్కరించాలని టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో శనివారం ఐటీడీఏ పీఓ చాహత్ బాజ్పాయ్‌ను కలిసి సన్మానించి, సమస్యలపై విన్నవించి, వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఈ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆత్రం భుజంగ్ మాట్లాడుతూ గిరిజన ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించాలని అన్నారు. విద్యార్థులకు ఆట వస్తువులను పంపిణీ చేసి, మంచి నీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులలో సీఆర్టీలను నియమించాలని అన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్యానికై రెగ్యులర్ వైద్య శిబిరాలు నిర్వహించాలని అన్నారు. విద్యా పర్యవేక్షణకు ఏజెన్సీ డీఈఓను నియమించాలని, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. పీఓను కలిసిన వారిలో టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆత్రం సుగుణ, నాయకులు శ్యాంరావ్ ఉన్నారు.

ఘనంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు



నవతెలంగాణ-ఇచ్చోడ

మనసున్న మహారాజు, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానాయకుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహా నాయకుడి చిత్రపటానికి పూలమాల వేసి ఘనా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, స్థానిక ఎంపీటీసీ జహీద్, సీనియర్ నాయకులు కిషన్ చౌవాన్, చోలే ప్రభాకర్, బోథ్ నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మెన్ కొత్తూరి లక్ష్మణ్, బోథ్ నియోజకవర్గ మైనార్టీ చైర్మెన్ ముస్తఫా, జిల్లా కార్యదర్శి భీమన్న, బత్తుల లక్ష్మణ్, మహబూబ్ బషీర్ పాల్గొన్నారు.

ఖానాపూర్‌రూరల్: దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్సార్ 74వ జయంతి వేడుకలను శనివారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మా బోజ్జు ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్ ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు చేసిన లబ్ధిల గురించి ఆయన ప్రస్తావిస్తూ వైఎస్సార్ అడుగుజాడల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు నడువాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ కడార్ల గంగనర్సయ్య, మాజీ వైస్ ఎంపీపీ తోట సత్యంలతో పాటు నాయకులు చింతపండు రవి, సలీం ఖాన్, నేత శ్యామ్, అశోక్, షౌకత్ పాషా, లక్ష్మణ్‌లతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

యాపల్‌గూడలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్



మండలంలోని యాపల్‌గూడలో కత్తి చిన్నమ్మ స్మారకార్థం ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం ఎంపీపీ గండ్రత్ రమేష్ ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ పెందురు గంగారాం, ఉపసర్పంచ్ ఎనగందుల జయంత్ గ్రామ పటేల్ కొడప నారాయణ పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిబిరంలో దాదాపు 250మంది వైద్యమందించారు. డయాబెటీస్, కీళ్ల వ్యాధులకు డాక్టర్ కత్తి శ్రీనివాస్‌బాబు ప్రత్యేక చికిత్స అందించారు. ఉచితంగా మందులను అందజేశారు. దాదాపు 150 మంది కండ్ల సమస్య ఉన్నవారికి కండ్ల వ్యాధులను గౌతమ్ కనిందే పరీక్షలు నిర్వహించారు. కండ్ల చుక్కల మందులు అందచేశారు. డయాబెటీస్ ఉన్నవారికి ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించి, షుగర్ వ్యాధి మందులను అందచేశారు. ఇలాంటి ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు వినియోగించుకొని అనారోగ్య సమస్యలను మెరుగుపర్చుకోవచ్చని అన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు చర్యలు తప్పవు

నవతెలంగాణ-నిర్మల్

ఇరు వర్గాల మధ్య వైశమ్యం సృష్టించి, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ ప్రవీణ్ కుమార్ శనివారం తెలిపారు. ఇటీవల ఖానాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఒకరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్టు తెలిపారు. ఒక వర్గానికి కించపరిచే విధంగా, శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా పోస్టులు చేసిన, గ్రూప్ అడ్మిన్‌పై, అందులో సభ్యులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వస్తున్నటువంటి పుకార్లను వివిధ పోస్టులను ప్రజలు ఎవరు కూడా నమ్మి అవేశాలకులోనై శాంతి భద్రతలకు భంగం కలుగజేయవద్దని సూచించారు. ఎవరైనా సోషల్ మీడియాలో ఫేక్ పోస్టుల్, వీడియోలు వైరల్ చేసి మతపరమైన విద్వేషాలు సృష్టించిన వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిర్మల్ జిల్లా పోలీసు వారి ఆధ్వర్యంలో ఉన్న సోషల్ మీడియా యూనిట్ మీ మీద 24/7 నిఘా ఉటుందని అన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని జామ్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను శనివారం కాంగ్రెస్ నాయకులు, ఉద్యమకారుడు కుచాడి శ్రీహరి రావు, జెడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డిలు పరామర్శించారు. జామ్ గ్రామానికి చెందిన గుద్దేటి లక్ష్మీనారాయణ, సమీర్, అలీముద్దీన్ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబాలను పరామర్శించి మృతికి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దశరథ్, రాజేశ్వర్, షేక్ సలీం, కాంగ్రెస్ నాయకులు వారి వెంట ఉన్నారు.

లక్ష్మణచాంద: మామడ మండలంలోని కమల్ కోట గ్రామానికి చెందిన ద్యగల భూషణ్ రోడ్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలిసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు శ్రీహరిరావు శనివారం బాధితున్ని పరామర్శించారు. అదేవిధంగా మామడ మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించి పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. శ్రీహరిరావు వెంట కరుణాకర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, నూకలపల్లి రాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్ మోటారుకు మరమ్మతులు

నవతెలంగాణ-ఖానాపూర్‌రూరల్

పట్టణ పొలిమేరలోని గాంధీనగర్ కాలనీ పరిసరాల్లో మున్సిపల్ నీటి సరఫరా బావిలో ఉన్న విద్యుత్ మోటారు పాడై నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడింది. శనివారం మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ స్పందించి విద్యుత్తు మోటార్‌కు మరమ్మత్తులు చేయించి పునరుద్ధరింపజేశారు. అనంతరం నీటి సరఫరాలో అంతరాయం లేకుండా యధావిధిగా సుభాష్‌నగర్ కాలనీకి తాగునీరు అందేలా చర్యలు తీసుకున్నట్టు ఆయన తెలిపారు. ప్రజలు స్థానికంగా ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే మున్సిపల్ కార్యాలయంలో కానీ మున్సిపల్ సిబ్బందికి కానీ సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్, సానిటేషన్ ఇన్స్‌పెక్టర్ మహేశ్వర్‌రెడ్డిలతో పాటు మున్సిపల్ వాటర్ సప్లై సిబ్బంది పాల్గొన్నారు.